


# నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా


మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 14, జూన్ 2025 16 పేజీలు




# ప్రయివేట్‌లో.. నిలువుదోపిడీ

## అధిక ఫీజులతో సామాన్యులపై మోయలేని భారం

'ప్రస్తుత తరుణంలో సామాన్య, మధ్యతరగతి వారికి ప్రైవేట్ విద్య అందని ద్రాక్షలా మారిందని చెప్పక తప్పడం లేదు..' ఎందుకంటే అధిక ఫీజుల మోతతో తల్లిదండ్రులను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారు... వేసవి సెలవుల్లో ప్రైవేట్ యాజమాన్యాలు తమ సిబ్బందిని ఊళ్లకు పంపించి అమాయక తల్లిదండ్రులను వారి వలలో వేసుకుంటున్నారు. తక్కువ ధరకే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని నమ్మ బలికించి తమ పిల్లలను జాయిన్ చేయించు కుంటున్నారు. తీరా పాఠశాలలో చేరిన తర్వాత యాజమాన్యాల అసలు రూపం బయటపడుతోంది.

కొత్తగూడెం, ప్రభాతవార్త :

ఖచ్చితంగా తమ పాఠశాలల్లోనే పుస్తకాలు, స్టేషనరీ, యూనీఫాం అన్ని కొనుగోలు చేయాలనే నిబంధనను విధించడంతో చేసేదేమీ లేక తల్లిదండ్రులు కొనక తప్పడం లేదు. కేజీ క్లాస్ పుస్తకాలు ఎంత కాదనుకున్నా సుమారు రూ.3 వేల వరకు అవుతుంది. అసలు ఓనమాలు కూడా రాని చిన్న పిల్లలకు వేలకు వేలు ఫీజులతో పాటు వేల రూపాయల పుస్తకాలు కొనిపించి తల్లిదండ్రులను నిలువునా ముంచేస్తున్నారు. కొన్ని పాఠశాలలకు అయితే అసలు

- ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు
- పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, యూనీఫాం అమ్మకాలు
- కచ్చితంగా కొనాల్సిందే అంటూ హుకుం
- బయట కంటే అక్కడ అన్ని ధరలు ఎక్కువే
- చోద్యం చూస్తున్న అధికారులు




# ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి


# ఆపరేషన్ కగార్‌ను ఖండిస్తున్నాం

మావోయిస్టు నేత మోహన్












# 'ప్రైవేట్'లో నిలువుదోపిడి

(మొదటి పేజీ తరువాయి..)

అనుమతులు ఉన్నాయో లేవో తెలియదు కానీ పాఠశాలలను మాత్రం నిర్వహిస్తున్నారు. ఇదేమిటని అడిగితే మాకు విద్యా శాఖ అధికారులు తెలుసు.. వాళ్లకు మాకు డీలింగ్స్ ఉన్నాయి.... మేం చూసుకుంటాం.. అంటూ చెప్పకనే చెప్తున్నారు.

**- అధిక ఫీజుల మోతతో సామాన్యులపై మోయలేని భారం..**

ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తున్నా కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. స్కూల్‌కొక రేటు చొప్పున వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే డిజిటల్ క్లాసులు, ఏసీ గదులు, ఏసీ క్యాంపస్, పోటీ పరీక్షలకు, ఇతర పరీక్షలకు, ఆ సెట్, ఈ సెట్... ఏదో ఒక సెట్ అంటూ... ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. అసలు తల్లిదండ్రులను ఊపిరాడనీయకుండా చేస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. సంవత్సరానికొకసారి ఫీజులు పెంచుతూ తమ పిల్లలు తరగతులు మారే కొలది ఫీజులు కూడా పెంచుకుంటూ పోతున్నారని, తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని తాము కష్టపడుతుంటే ప్రైవేట్ ఫీజుల మోతతో తమపై మరింత భారం పడుతోందని, తాము భరించలేకపోతున్నామంటూ సామాన్య, మధ్యతరగతి ప్రజలు చెప్తున్నారు.

**- పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అమ్మకాలు**

ప్రైవేట్ స్కూల్ పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ, యూనిఫాం ఇలా అన్ని రకాల వస్తువులు తమ వద్దనే కొనుగోలు చేయాలి... పాఠశాల ఆవరణలోనే బుక్‌స్టాల్ ఉంటుంది... బయటికి వెళ్లాల్సిన అవసరం ఉండదంటూ చెప్పి మరీ తమ వద్దనే బుక్స్ కొనాలని ఆయా యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నారు. ఒక వేళ పాఠశాలలో కాకుండా బయట పుస్తకాలు కొనుగోలు చేస్తే వాటిని తరగతి గదిలోకి కూడా అనుమతించడం లేదంటూ పలువురు తల్లిదండ్రులు చెప్తున్నారు. అయితే సదరు విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలలో ఉండే బుక్‌స్టాల్స్‌ను తనిఖీ చేసి అక్కడ ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలంటూ తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఒకసారి అధికారులు తనిఖీలు చేస్తే ఖచ్చితంగా పాఠశాల యాజమాన్యాల తీరులో మార్పు వస్తుందంటూ చెప్తున్నారు.

**- చోద్యం చూస్తున్న అధికారులు....**

ప్రైవేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన సంబంధిత విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు అనుమతులు లేకుండా కూడా పాఠశాలలను ఏర్పాటు చేసి అర్హత లేని సిబ్బందిని నియమించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంటే అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. మండల స్థాయిలో అధికారులు ఉన్నా కానీ వారంతా నామ మాత్రమే అని, అంతా చక్రం తిప్పేది మాత్రం జిల్లా అధికారే పలు ఆరోపనలు వస్తున్నాయి. విద్యాశాఖను గాడిలో పెట్టాల్సిన అధికారులు నోరు మెదపకపోవడంతో అధికారుల తీరును తల్లిదండ్రులు ఎండగడుతున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నా కానీ ఎందుకు నోరు మెదపడం లేదంటూ నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజులను నియంత్రించాలని ప్రజలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



## అహ్మదాబాద్ విమాన ప్రమాదం పట్ల నయీమ్ ఖురేషి దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సంతాపం

**కొత్తగూడెం టౌన్, జూన్ 13 – ప్రభాతవార్త :**
అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 265 మంది మృతి చెందటం కలచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు దైవం ఆత్మ స్థైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.

## ఇదెక్కడి సామాజిక న్యాయం..!

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*
సామాజిక న్యాయం చాటున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుందని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయపడినారు. ఆర్ట్స్ కళాశాల లో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలకు మంత్రివర్గంలో మూడు మంత్రి పదవులు మాత్రమే (20 శాతం) కేటాయించటం అవి కూడా ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించినారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకి నాలుగు మంత్రి పదవులు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు మంత్రి పదవులు మాత్రమే కేటాయించటం సామాజిక న్యాయమేనా అని ప్రశ్నించారు. బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు ప్రతిపాదించి బిల్లు పెట్టి శాసనసభ ఆమోదంతో కేంద్రానికి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు ప్రకారంగా మంత్రివర్గంలో ఏడు మంత్రి పదవులను ఎందుకు కేటాయించలేదు? ఇవ్వకుండా ఏ చట్టాల అడ్డుపడ్డాయో చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పులతడక లాంటి కుల గణన, బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా మోసం చేయటం, హామీ ఇచ్చి శాసనసభ ఎన్నికలలో సీట్లు కేటాయించకపోవడం, పూలే విదేశీ విద్యా జ్యోతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యను పెంచకపోవడం, సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవటం సామాజిక న్యాయమా సామాజిక మోసమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి విషయంలో బీసీలను మభ్యపెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్ ఎర్రబోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలు నిర్మిస్తే నేరుగా జైలుకే

**-తహసీల్దార్ కే.రాజ్‌కుమార్**

*సంగెం, జూన్ 13, ప్రభాతవార్త*
ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలు నిర్మిస్తే నేరుగా జైలుకు వెళ్లడం తప్పదని సంగెం మండల తహసీల్దార్ కే.రాజ్‌కుమార్ తెలిపారు. సంగెం మండల పరిధిలో గల తీగరాజుపల్లి గ్రామంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవిన్యూ సదస్సుల్లో భాగంగా సంగెం మండల పరిధిలోని రెవిన్యూ గ్రామం తీగరాజుపల్లిలో ఇంచార్జి డిప్యూటి తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి సమావేశానికి మండల తహసీల్దార్ కే.రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులకు గత ప్రభుత్వంలో ఉండబడిన దరణి పోర్టల్, నేటి భూభారతికి ఉండే తేడాలపై రైతులకు తహసీల్దార్ రైతులకు అత్యంత క్లుప్తంగా వివరించారు. ఇందులో పట్టా భూమి, ఇనాము, లామిని, సీలింగ్ వారసత్వం, భాగాల పంపకం, సాదాబైనామా, కొనుగోలు, రిజిస్ట్రేషన్, దానం, బహుమతులు, తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. సోమ్లాతండా, తీగరాజుపల్లి, కొత్తగూడెం గ్రామ రైతులు పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలపై తహసీల్దార్‌కు తమ సమస్యలను వివరించారు. గత ప్రభుత్వంలో సాదాబైనామాలో దరఖాస్తు చేసుకున్న వారు ఆనాడు ప్రభుత్వం సాదాబైనామా నిలిపివేయగా మళ్లీ తిరిగి ఆయా గ్రామాల రైతులు పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులు అత్యధికంగా చేసుకోవడం గమనార్హం. అనంతరం స్థానిక తీగరాజుపల్లి గ్రామంలోని ఎన్‌టిఆర్ చౌరస్తా సర్కిల్‌లోని 563 సర్వే నెంబర్‌లో ఒక ఎకరా 23 గుంటల భూమి ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో ఇటీవల స్థానిక గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఇల్లు నిర్మాణం కోసం ముగ్గుపోయడంతో స్థానిక గ్రామస్తులు ఆగ్రహంతో ఉన్నారు. ఈ సందర్భంగా భూభారతి సమావేశంలో స్థానిక గ్రామస్తులు ఇండ్ల నిర్మాణం కట్టడాలను ఆపివేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే వారిని ఉపేక్షించేది లేదని ఇల్లు నిర్మాణాలు కాని ఇతర కట్టడాలు కాని చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చట్టపరంగా నేరుగా జైలుకు పంపడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అదేవిధిగా చిరు వ్యాపారుల పేరుతో చిన్న చిన్న షాపులు పెట్టుకుంటూ వాటి షాపుల చుట్టు అక్రమంగా గోడలు నిర్మాణం చేపడుతూ ఆక్రమించుకునే ప్రయత్నాలు చేస్తే వారిని అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటామని వారికి ఏ రాజకీయ నాయకులు అండగా ఉన్నా ప్రభుత్వ భూమి యాక్ట్ ప్రకారంగా వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షలు విధిస్తామని వారు జైలుకు పోవడం తప్పదని మరోసారి వారిని హెచ్చరించారు. ఈ భూభారతి సమావేశంలో మండల రెవిన్యూ అధికారి శారద, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, మాజీ సర్పంచ్ కరుగుత్త రమాగోపాల్, సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, ఇల్ల నిర్మాణాల కట్టడాలపై వినతిపత్రం అందించిన వారిలో సంగెం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి.పాషా, స్థానిక కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు ఇటుకాల రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల బక్కయ్య, కరుజుగుత్త గోపాల్, చిన్నగోపాల్, స్థానిక మాజీ సోషల్ మీడియా ఇంచార్జి సోలగూడి ప్రమోద్, స్థానిక నాయకులు రంగరాజు మహేష్‌చంద్ర, సన్ని, ఇటుకాల సుమన్, ముత్యాల సమ్మయ్య, ఇందిరమ్మ కమిటి మెంబర్లు మైనాల రవీందర్, సోలగూడి ప్రవీణ్, ఇటుకాల రవీందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈసారైనా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ ఇస్తారా!

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*
ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకి ఈ విద్యా సంవత్సరం నుండైనా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ విద్యార్థులకి ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి విద్యా సంవత్సరంలో బిసి విద్యార్థులకి పూర్తి ఫీజులు చెల్లించలేదని, కనీసం ఈ విద్యా సంవత్సరం నుండైనా ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకి ర్యాంక్ తో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బిసి విద్యార్థులకి కేవలం 35వేల రూపాయల ఫీజులను మాత్రమే ప్రభుత్వం చెల్లించటం వలన బీసీ విద్యార్థులకు ఫీజుల చెల్లింపు ఆర్థిక భారంగా మారింది. పూలే విదేశీ విద్యా జ్యోతిపథకం ద్వారా బీసీ విద్యార్థుల లబ్ధిదారుల సంఖ్యను కూడా పెంచకుండా బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని అభిప్రాయపడినారు.

## వ్యవసాయం సాగులో రైతులు మెలుకువలు పాటించాలి

*పర్వతగిరి, జూన్ 13, ప్రభాతవార్త*
వ్యవసాయం సాగులో రైతులు మెలుకువలను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.జీ.సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలం, ఏనుగల్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, డా.జీ.సంతోష్‌కుమార్, యస్.సౌజన్య, వ్యవసాయ విస్తరణ యస్.రాజేష్‌లు మాట్లాడుతూ వ్యవసాయంలో యూరియాను ప్రతి పంటకు శాస్త్రీయంగా నిర్ణయించిన మోతాదులోనే వేసుకోవాలని నిర్ణయించిన మోతాదుకు మించి అధికంగా వేయడం వలన పంట నష్టంతో పాటు పర్యావరణం, భూమికి హాని కలుగుతుందని తెలియజేశారు. అధిక యూరియా వేయడంతో పంటకాలం పెరగడం, పురుగుల ఉధృతి అధికంగా ఉండడం. గాలి బలంగా వీచినప్పుడు పైరు నేలరాలడం, రైతులు సాగు ఖర్చులు పెరగడం వంటి నష్టాలుంటాయి. వ్యవసాయంలో నీటిని సమర్థవంతంగా ఎలా వాడుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో రసాయనాల వినియోగాను తగ్గించి ఇతర విధానాల ద్వారా పంట మార్పిడి పద్ధతులను అనుసరించడం, వేపకషాయాలను, వినియోగించడం, పంట చుట్టు బంతిపూలను పెంచడం వంటి పద్ధతుల ద్వారా పురుగుల ఉధృతిని తగ్గించడంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డా.యస్. సౌజన్య మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొన్నప్పుడు రశీదులను తీసుకోవాలని, వాటిని జాగ్రత్తగా వాడుకోవాలని తెలియేశారు. ఈ రశీదులను ప్రకృతి విపత్తుల ద్వారా పంట నష్టం జరిగినప్పుడు భీమా పొందుకు అవసరం అవుతాయి. నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు పురుగుమందులు, కొనుగోలు చేసినప్పుడు రశీదులతో విక్రేత వద్ద ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రధానమంత్రి బీమా యోజన క్రింద క్లెయిం చేయడానికి రశీదులు అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొని సాగులో వారికి ఎదురవుతున్న సమస్యలను శాస్త్రవేత్తలు, అధికారులతో చర్చించారు. శాస్త్రవేత్తలు, అధికారులతో పాటు బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు సాయిలక్ష్మి, సాయిప్రణీత్ పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ సీపీఎం పార్టీని బలోపేతం చేయాలి



**కామేపల్లి, జూన్ 13 ప్రభాత వార్త:**

ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ సిపిఎం పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్య దర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వైరా డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు శుక్రవారం నిర్వహించారు. శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు తరగతులను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజాక్షేత్రంలో



ఉంటూ పని చేయాలని, పార్టీని పెంచేడానికి కృషి చేయాలని, ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎప్పటి కప్పుడు వ్యతిరేకించి ప్రజలను చైతన్య పరుస్తూ సమీకరించి పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్ర భుత్వం మతం పేరుతో ప్రజల ను చీలుస్తూ రాజ్యాంగాన్ని కాల రాస్తుందని విమర్శించారు. రాష్ట్ర కమిటీ సీనియర్ నాయ కులు పి. సోమయ్య పార్టీ కార్యక్రమాలు, సిపిఎం విశిష్టత అనే అంశాన్ని బోధించి వర్గ పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంకు ముందుగా శిక్షణ తరగతుల ప్రారంభానికి సూచికంగా పార్టీ సీనియర్ నాయకులు వింజం నాగభూష ణం పార్టీ ప్రతాకాన్ని ఆవిష్క రించారు. అమర వీరుల చిత్రపటాలకు పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, తాళ్ల పల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరా వు, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, కే. నరేంద్ర, దొంత బోయిన నాగేశ్వరావు, చింత నిప్పు చలపతిరావు, మచ్చా మణి, చెరుకుమలి కుటుంబ రావు, బాణాల శ్రీనివాసరావు, బాధవత్ శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు,

## రైతులకు మేలు చేయడం కోసమే భూ భారతి సదస్సులు



**తల్లాడ, జూన్ 13, ప్రభాతవార్త**

రైతులకు మేలు చేయడం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం ద్వారా గ్రామసభల నిర్వహణకు శ్రీకారం చుట్టిందని తహశీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తెలగారం, నూతనకల్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ రైతులు తమ సమస్యలను వినతిపత్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకనుగుణంగా తమ భూములకు సంబంధించి పాస్‌పుస్తకాలు రాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు ఆర్జీలు పెట్టుకోగా సిబ్బంది రశీదులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ డిటి స్టాలిన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, సిబ్బంది చిట్టెమ్మ, షేక్ రహీమ్, పంచాయితీ కార్యదర్శులు, డీలర్లు పాల్గొన్నారు.

## పోటు సత్యం మృతదేహానికి కట్ల నివాళులు

**వైరా, మే13, ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డులో నివాసం ఉంటున్న కాంగ్రేస్ పార్టీలో సీనియర్ నాయకులు పోటు సత్యం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి మృతదేహానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రేస్ పార్టీ అభివృద్ధి కోసం కొన్ని దశాబ్దాల పాటు పోటు సత్యం సేవలందించారని వారి మరణం పార్టీకి తీరని లోటని కట్ల రంగారావు పేర్కొన్నారు. నివాళులు అర్పించిన కాంగ్రేస్ పార్టీ నాయకులు రేచర్ల నాగేశ్వరరావు, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, మూల దుర్గాప్రసాద్, రేచర్ల ప్రభాకర్, బండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. నాల్గో వార్డు నందు సీనియర్ కాంగ్రేస్ నాయకులు పోటు సత్యనారాయణ గుండెపోటుతో అకాల మరణం చెందారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి భౌతికఖాయాన్ని సందర్శించి కాంగ్రేస్ జెండా కప్పి పూలమాల వేసి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, బొర్రా రాజశేఖర్, దొడ్డా పుల్లయ్య, పాలేటి నర్సింహారావు, పమ్మి అశోక్, పెద్దప్రోలు లక్ష్మయ్య, బొర్రా గోవిందరావు, పోటు మధు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించండి

**కామేపల్లి, జూన్ 13 ప్రభాతవా ర్త :**



అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి వారి భవిత కు పునాది వేయాలని ఎంపీడీ వో జి. రవీందర్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో అంగన్వాడి కేంద్రా న్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోవింద్రాల5 అంగన్వాడీ కేంద్రం నిర్వహణ, సిబ్బంది పనితీరు, పిల్లల హాజరు, పిల్లల నమోదుకు తీసుకుంటున్న చర్యలను, పౌష్టికాహారం అందజేత వంటి అంశాలను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా పలు సలహా లు సూచనలు కూడా చేశారు. అనంతరం గోవింద్రాల సెక్టార్ సూపర్వైజర్ వి. లలితమ్మ ఆధ్వర్యంలో సామూహిక సీమంతము నిర్వహించారు. అదే విధంగా అమ్మ మా అంగన్వాడి బాటపై గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచా యతీ కార్యదర్శి బి. ప్రవీణ్, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, తల్లులు, గర్భిణీలు, యుక్త వయస్సు బాలికలు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టేకుల తండా జిపిఎస్ లో సామూహిక అక్షరాభ్యాసం

**కామేపల్లి, జూన్ 13 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవా రం సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమా న్ని నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులు మాలోతు రాజా నాయక్, సఫావట్ కిషన్, తేజావత్ వీరన్న పాఠశా లలో నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మంచి విజ్ఞానాన్ని, విద్యాను సాధించి సరస్వతి కటాక్షములు అనుగ్రహించాలని ఆకాంక్షి ం చారు. వారికి మంచి విద్యను అందించుటకు కృషి చేస్తామని ఉపాధ్యాయులు స్పష్టం చేసి వారిని ఆశీర్వదించి విద్యాభ్యాసం చేయడం చే యడం జరిగింది.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**మేళ్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త**

మ్తండలంలోని మేళ్లచెరువు, వెంకటరామాపురం, యర్రగట్టుతుండా, వేపలమాదారం, వెల్లటూరు, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, దుబ్బతండా, కప్పల కుంటతండా, కిందితండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా గ్రామాలలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం, బాలలసభ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేనేపల్లి నర్సింహారావు, ఆకుల కోటేశ్వరరావు, ఉల్లంగంటి రామకోటేశ్వరరావు, దేవరం శ్రీధర్, వచ్చు నాగేశ్వరరావు, శ్రీనివాసనాయక్, లకావత్ రమేష్, షేక్ షరీఫ్, బాణోతు మాన్సింగ్, గుగులోతు బాలయ్య, నాగెళ్ల నర్సింహారెడ్డి, బాడిశె పుల్లయ్య, బొర్ర వీరయ్య, గండు వీరస్వామి, సాలె సుధాకర్, కాసర్ల రమేష్, సాయిని రమేష్ పాటు ఉపాధ్యాయులు,

## నేరాలు-దారుణాలు



## పేకాటరాయుళ్ల అరెస్టు.

**పినపాక ప్రభాత వార్త, జూన్ 13.**

పేకాట రాయుళ్ళ అరెస్టు చేసిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకుడిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాలతో సిఐ వెంకటేశ్వరరావు సూచనలతో సిబ్బందితో కలిసి టి కొత్తగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో రైడ్ చేయగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు. వారి వద్ద 5,100 రూపాయల నగదు, 5 ద్విచక్ర వాహనాలను అదుపులో తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. మరొక నలుగురు వ్యక్తులు ఘటనా స్థలం నుంచి పారిపోయినట్లు, మొత్తం 8 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.

## దాడి ఘటనలో నలుగురిపై కేసునమోదు

**కూసుమంచి, జూన్ 13 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ కిన్నెర ఈదమ్మ సహా ఆమె భర్త, ఇద్దరు కుమారులపై కూసుమంచి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. బాధితులు శుక్రవారం మీడియాకు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద పాత బాకీ వసూళ్లకై వెళ్లిన ఆశ వర్కర్ ఈదమ్మ సదరు వ్యక్తిపై దురుసుగా మాట్లాడుతున్న నేపథ్యంలో ఇరువురి మధ్య వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి. అనంతరం నాయకన్ గూడెంలో ఉన్న తన ఇద్దరు కుమారులకు రెచ్చగొట్టే ధోరణిలో చెప్పి ఒక పథకం ప్రకారం ఏపీ39కేసీ9126 నెంబర్ గల కారులో కత్తులు తీసుకొని ముత్యాలగూడెంలోని సదరు వ్యక్తి అద్దెకు ఉంటున్న ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆ వ్యక్తి అక్కడ లేకపోవడంతో ఇంటి తలుపులను పగలగొట్టి ఇంట్లోని సామాన్లను ధ్వంసం చేసి ఇంట్లో ఉన్న పిల్లలను భయభ్రాంతులకు గురి చేశారు. అంతటితో ఆగక సదరు వ్యక్తిని మరో ఇంట్లో వెతకగా అక్కడ కూడా లేకపోవడంతో రోడ్డుపై తారస పడ్డ ఆ వ్యక్తిని అతని భార్యని కొంతదూరం వెంబడించారు. భయభ్రాంతులకు గురైన అతను, అతని భార్య జనం ఉన్న చోటికి వెళ్లగా వారి వెంట తెచ్చుకున్న కత్తులతో దాడి చేసేందుకు ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న జనం ఆయుధాన్ని (కత్తి) లాక్కొని, ఇలా చేయడం తప్పని అడ్డుకున్నారు. ఈ ఘటనపై బాధితుని భార్య మాతంగి మమత ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశా వర్కర్ కిన్నెర ఈదమ్మ, ఆమె భర్త పెద్ద వీరభద్రం, కుమారులు ప్రవీణ్, ప్రదీప్ పై పలు సెక్షన్ల కింద (ఎఫ్ఐఆర్ నంబర్ 169/2025) పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సింగరేణి కార్మికుడు మృతి

**ఇల్లందు టౌన్, జూన్ 13, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా గెస్ట్ హౌస్ లో వంట మనిషిగా పనిచేస్తున్న కార్మికుడు పిల్లి శ్రీనివాస్ (61) శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 16న శ్రీనివాస్ కుమార్తె వివాహం ఉండడంతో బంధువులకు పత్రికలను ఇచ్చి ఇల్లెందుకు వస్తున్న క్రమంలో మండలంలోని అందుగుల బోడు గ్రామం వద్ద వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడికి భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## రైతు భరోసా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**కామేపల్లి, జూన్ 13 ప్రభాతవా ర్త :**

రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి శుక్రవారం కోరారు. జూన్ 5, 2025 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అన్నారు. దరఖాస్తు ఫారంకు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌం ట్, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను జతపరిచి సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజే యాలని కోరారు. ఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆమె కోరారు.



# మత్స్యకారులకు తెప్పలు,వలల పంపిణీ

జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుకు కృషి..

మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితి మెరుగుపర్చుకోవాలి.

మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా బ్యూరో,ప్రభాత వార్త,** జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచుతూ, మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో యుఎస్టి, నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో జీవంతరావుపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన కుటుంబాలకు 25 తెప్పలు చేపలు పట్టే వలలు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జీవంతరావుపల్లి గ్రామంలో అధికంగా ఉన్న మత్యకారులకు నిర్మాణ్ సంస్థ వారు తెప్పలు , వలలు అందించడం చాలా అభినందిందనీయం అని నిర్మాణ్ సంస్థ వారికి అభినందించారు.జీవంతరావు పల్లి గ్రామాన్ని ప్రభుత్వ పథకాల అమలులో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎన్నుకుని ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ములుగు మున్సిపాలిటీలో కలవడంతో గ్రామానికి డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ తో అభివృద్ధి జరుగుతుందని గ్రామాన్ని మోడల్ గ్రామంగా నిర్మించుకుని అందరూ ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని అశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మాట్లాడుతూ తమ గ్రామానికి కావలసిన ప్రతి పథకాన్ని అమలు చేయిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి సీతక్కకి మా గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్ననని సంతోషాన్ని వ్యక్త పరిచారు.ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామస్థులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం రెవెన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 సంబంధించిన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని ధరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలను పలు సందేహాలను నివృత్తి చేశారు.మండల అధికారులు, నాయకుల సమన్వయంతో ప్రజలకు అవగాహన చేస్తూ ధరఖాస్తుల స్వీకరణ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## యోగతో మెరుగైన సంపూర్ణ ఆరోగ్యం.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ముందస్తుగా నిర్వహిస్తున్న దశాబ్దపు ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్, ఇతర కార్యాలయ సిబ్బందికి జిల్లా ఆయుష్ శాఖ అధ్వర్యంలో యోగ శిక్షకులచే శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి యోగ శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రజలందరూ, అధికారులందరూ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తమ ఆరోగ్యం కోసం కూడా తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతిరోజు యోగ చేయడం వలన బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు. యోగ చేయడం వలన మానసిక ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు. అధికారులను ప్రతిరోజు యోగా చేసి పని ఒత్తిడిని తగ్గించుకుంటూ,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంనకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని,ఆరోగ్యానికి సంబంధించిన మెలుకువలు తెలుసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోఇన్స్పెక్టర్ గురు శివ కృష్ణ,హరిత, మానస,లయ, ప్రియాంక, గిరివర్ధన్ పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

బడిబాటలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ఎంపీపీఎస్ లక్ష్మీనగరం పాఠశాల నందు నూతనంగా చేరిన ఒకటవ తరగతి విద్యార్థులకు పాఠశాలలో రంగు రంగుల పువ్వులతో,ఆకుపచ్చ తోరణాలతో అలంకరించబడిన సరస్వతి దేవి ఆవరణంలో "సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు బొడ్డు నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ బడిలో చేరిన విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత పుస్తకాలు,రాతపుస్తకాలు,వర్క్ బుక్ లు,యూనిఫామ్, ఉచిత భోజన సౌకర్యంతో పాటు సహజ సిద్ధమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మేము కృషి చేస్తామని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ బడిలోఅధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశం పొందడంలో గ్రామస్థుల కృషి మరువలేనిది అని అన్నారు.అనంతరం విద్యార్థులకు,గ్రామస్థులకు స్వీట్స్ పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు టి.హైమావతి,ఏఎన్ఎం దుర్గా దేవి,అంగన్వాడి సిబ్బంది,భవిత సెంటర్ సిబ్బంది,గ్రామ యువకులు, విద్యార్థుల తల్లి దండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మంచినీటి శుద్దీకరణ యంత్రాన్ని ప్రారంభించిన..మంత్రి సీతక్క.

సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా ప్రతి ఇంటికి నీటిని అందిస్తామన్న మంత్రి



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రతి ఇంటికి సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా నీరు అందించుటకు నీటి శుద్ధీకరణ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ యంత్రాన్ని (ఆటోమేటిక్ క్లోరినేషన్ డౌసింగ్ సిస్టము) మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలోనే మొట్టమొదటగా ఏర్పాటు చేయబడిన "ఈ సాంకేతికత లక్షలాది మందిని తాగునీటి సమస్య నుండి కాపాడుతుందని,ప్రతి గ్రామీణ ఇంటికి సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా నీరు అందుతుందని, సెన్సార్ పీడ్బ్యాక్ ఆధారంగా ఆటోమేటెడ్ డోసింగ్ అవుతుంది. మానవ తప్పిదాలు, నిర్వహణ ప్రయత్నాలను బాగా తగ్గిస్తుందని తెలుపుతూ ఈ సాంకేతికత జల్ జీవన్ మిషన్ కోసం ఒక ముఖ్యమైన ముందడుగు అని సార్వత్రికంగా స్వచ్ఛమైన తాగునీటిని పొందాలనే జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని తెలిపారు.ఇనిషియేటివ్ ఇంజనీరింగ్ కంపెని ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ వ్యవస్థ జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ద్వారా ఎంపానెల్ చేయబడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపాల్ కమిషనర్ సంపత్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మాజి పంచాయతీ కార్యదర్శిరఘు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్డ్యాం నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని బొజ్జిగుప్ప గ్రామ సమీపంలో నిర్మిస్తున్న చెక్డ్యాం నిర్మాణ పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు, క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్ల బృందం శుక్రవారం పరిశీలించింది. బొజ్జిగుప్ప గ్రామ సమీపంలో రూ.3.30 కోట్ల నిధులతో చెక్డ్యాం నిర్మాణ పనులను ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కొన్ని రోజుల క్రితం చేపట్టింది. కాగా ... నిర్మాణ పనులను ఎస్సీ టీ.రవికుమార్, క్వాలిటీ కంట్రోల్ ఈఈ వెంకటరమణలు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ సయ్యద్అహ్మద్జానీ, డీ ఈ ఎన్.మధుసూదన్, రవీందర్, ఏఈలు రాజు నవశేన్ , శ్రీకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రీయ వ్యవసాయం కిచెన్ గార్డెన్స్ పై అవగహన సదస్సు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:

వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధిలో కలిపాక గ్రామంలో సేంద్రీయ వ్యవసాయం, కిచెన్ గార్డెన్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.ఈ సదస్సు కాఫేడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ కన్య పాల్గొన్నారు. శ్రీ కన్య మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంలో పంటల పెంపకానికి ఖరీదైన ఎరువులు పురుగుల మందులు వాడవలసిన అవసరం లేదన్నారు. అదనపు ఖర్చు ఉండదన్నారు. రసాయన , ఎరువులు వినియోగించే ఉత్పత్తులతో పోలిస్తే సేంద్రియ ఉత్పత్తులు మరింత పోషకమైనవి ఆరోగ్యానికి మంచివి అన్నారు. ఇంటిలో కొంచం ఖాళీ స్థలం లో కూరగాయల మొక్కలు పెంచటం వలన స్వంతంగా పరిశుభ్రమైన వాతావరణంలో పండ్నిచడమే కాకుండా ఎంతో సమయం డబ్బు ఆదా అవుతుంది అన్నిటికి మించి ఆరోగ్యం ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్ ,వాజేడు కోఆర్డినేటర్ కామేష్, యానిమేటర్ ప్రశాంత్ , నరేష్ గ్రామస్తులు 80మంది పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కలెక్టర్‌కు వినతి

**కొత్తగూడెం, జూన్ 13 - ప్రభాతవార్త :**

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. సకల జనులు నిస్వార్థంగా, త్యాగ నిరతితో దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ఫలితంగా, బలిదానాల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దాదాపు ఆరు దశాబ్దాలపాటు సాగిన తొలి దశ, మలిదశ ఉద్యమాలలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 1300 మంది బలిదానాలకు పాల్పడ్డారు. ఇంత ఘనమైన చరిత్ర వున్న ఉద్యమకారులు ఆర్థికంగా, గుర్తింపు లేక మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారంతా తీవ్ర మనోవేదనకు లోనయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు పెన్షన్, ఉద్యమకారులకు



250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు వాటా కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ కె నభి సాహెబ్, బరగడ దేవదానం, కుడిక్యాల ఆంజనేయులు, హుస్సేన్, బుడగం నాగేశ్వర్ రావు, మూల నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మార్పు

**- కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

**కొత్తగూడెం, జూన్ 13 - ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్ఈ, డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఏఏవోల ఫోన్ నంబర్లు మార్పు చేయడం జరిగిందని కొత్తగూడెం ఎస్ఈ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు మారిన నూతన ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

- కొత్తగూడెం ఆపరేషన్ డివిజన్ పరిధిలో...

డీఈ కొత్తగూడెం - 8712485849, ఏడీఈ కొత్తగూడెం - 8712485853, ఏఈ కొత్తగూడెం నార్త్ సెక్షన్ - 8712485854, ఏఈ కొత్తగూడెం సౌత్ సెక్షన్ - 8712485864, ఏఈ చుంచుపల్లి సెక్షన్ - 8712485870, ఏడీఈ లక్ష్మీదేవిపల్లి - 8712485877, ఏఈ లక్ష్మీదేవిపల్లి సెక్షన్ - 8712485878, ఏఈ టేకులపల్లి సెక్షన్ 8712485884, ఏఈ బొమ్మనపల్లి సెక్షన్ - 8712485890, ఏడీఈ సుజాతనగర్ - 8712485895, ఏఈ సుజాతనగర్ సెక్షన్ - 8712485896, ఏఈ జూలూరుపాడు సెక్షన్ - 8712485902, ఏఈ చంద్రుగొండ సెక్షన్ - 8712485910, ఏఈ అన్నపురెడ్డిపల్లి సెక్షన్ - 8712485717, ఏడీఈ ఇల్లెందు - 8712485923, ఏఈ ఇల్లెందు టౌన్ సెక్షన్ - 8712485924, ఏఈ ఇల్లెందు రూరల్ సెక్షన్ - 8712485931,

- పాల్వంచ ఆపరేషన్ డివిజన్ పరిధిలో...

డీఈ పాల్వంచ - 8712485949, ఏడీఈ పాల్వంచ - 8712485951, ఏఈ పాల్వంచ టౌన్1 సెక్షన్ - 8712485952, ఏఈ పాల్వంచ టౌన్2 సెక్షన్ - 8712485962, ఏఈ పాల్వంచ రూరల్ సెక్షన్ - 8712485966, ఏఈ ములకలపల్లి సెక్షన్ - 8712485974, ఏడీఈ అశ్వారావుపేట - 8712485983, ఏఈ అశ్వారావుపేట సెక్షన్ - 8712485984, ఏఈ వినాయకపురం సెక్షన్ - 8712485991, ఏఈ దమ్మపేట సెంక్షన్ - 8712485996, ఏఈ గండుగులపల్లి సెక్షన్ - 8712486006.

- భద్రాచలం ఆపరేషనల్ డివిజన్ పరిధిలో...

డీఈ భద్రాచలం - 8712486022, ఏడీఈ భద్రాచలం - 8712486026, ఏఈ భద్రాచలం టౌన్ సెక్షన్ - 8712486027, ఏఈ బూర్గంపాడు సెక్షన్ - 8712486038, ఏఈ సారపాక సెక్షన్ - 8712486047, ఏడీఈ చర్ల - 8712486053, ఏఈ దుమ్ముగూడెం సెక్షన్ - 8712486063, ఏడీఈ మణుగూరు - 8712486074, ఏఈ మణుగూరు సెక్షన్ - 8712486075, ఏఈ అశ్వాపురం సెక్షన్ - 8712486086, ఏఈ పినపాక సెక్షన్ - 8712486094, ఏఈ కరకగూడెం సెక్షన్ - 8712486101.

- ఏఏవోలు...

ఏఏవో కొత్తగూడెం - 8712485922, ఏఏవో పాల్వంచ - 8712485982, ఏఏవో ఇల్లెందు - 8712485948, ఏఏవో భద్రాచలం - 8712486073, ఏఏవో మణుగూరు - 8712486105.

# ఏరియాలోని ఉద్యోగులకు గిఫ్టులు ఇవ్వాలి

**రుద్రంపూర్, జూన్ 13 - ప్రభాతవార్త :**

సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని ప్రతి ఉద్యోగి నుండి సి.ఈ.ఆర్.క్లబ్ ద్వారా 10 రూపాయలు ఉద్యోగుల జీతం నుండి కట్ చేయడం జరుగుతుంది, క్లబ్ ద్వారా కట్ చేసిన రూపాయలు ప్రతి సంవత్సరం క్లబ్ మెంబర్స్ కి వస్తు రూపంలో ఉద్యోగులందరికీ గిఫ్ట్ ఇవ్వడం జరుగుతుంది, అలాగే ఈ సంవత్సరం కూడా సి.ఈ.ఆర్.క్లబ్, కమిటీని ఏర్పాటు చేసి క్లబ్ మెంబర్స్ అందరికీ గిఫ్ట్ అందజేయా వలసిందిగ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,కొత్తగూడెం



ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజు ను కలిసి, మెమొరాండం ఇవ్వడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి, కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగులందరికీ త్వరలోనే కమిటీ ఏర్పాటు చేసి గిఫ్ట్ ఇచ్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేట్ బ్యాంకులు

**- చర్యలు తీసుకోవాలని నాయకుల డిమాండ్**

**కొత్తగూడెం టౌన్, జూన్ 13 - ప్రభాతవార్త :**

రామవరంలో ఏడువార్డులు పరిధిలో ఉన్న మహిళలని ఇబ్బంది పెడుతున్న బందన బ్యాంక్, పేర్నుల బ్యాంక్, అన్నపూర్ణ బ్యాంక్, బిఆర్ఎల్ బ్యాంక్, డబల్ ఎక్స్ ఎల్ బ్యాంక్, యూనిటీ బ్యాంక్, తిరుమల బ్యాంక్‌లు వారు వారాల లోన్లు ఇచ్చి మహిళలని లోన్లు వసూలు చేసే క్రమంలో మహిళలని చూడకుండా ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ వీడియోలు తీస్తూ అసభ్యకర పదజాలాలతో దూషిస్తున్న ఈ బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని గౌరవ జిల్లా కలెక్టర్ గారిని ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు మరియు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య గౌరవ జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు లోన్లు పేరుతో మొదటి గానే ఇన్సూరెన్స్ పేరుతో 3000 కమిషన్ పేరుతో 2000 వసూలు చేస్తూ ఇబ్బందులు పెడుతున్న ఈ ప్రైవేటు



బ్యాంకులపై తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఉక్కు పాద మోపాలని ప్రభుత్వాన్ని కోరారు మహిళల పట్ల సభ్యంగా ప్రవర్తిస్తే ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని కోరారు వారు పెట్టే ఇబ్బందులు తాళ్ళ లేక ఈ మధ్యకాలంలోనే ఒక మహిళ ఉరి వేసుకున్న సంగతి మరవకముందే ఈ ప్రవేటు బ్యాంకుల రికవరీ చేసే గుమస్తాలు ఆగడాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు భూక్య శ్రీనివాస్ కనుకుంట్ల శ్రీనివాస్ సనపవీరభద్రం మహిళా సమైక్య నాయకురాలు ధార లక్ష్మి అన్నపూర్ణ సుభద్ర సుగుణ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చుంచుపల్లి, జూన్ 13:**

33/11కేవీ చుంచుపల్లి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల చేయడం కారణంగా శనివారం విద్యానగర్, రామాంజనేయ కాలనీ, రామ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, గాంధీ కాలనీ, ఏరియాలలో ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని చుంచుపల్లి ఏఈ లక్ష్మీ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు మాతో సహకరించగలరని మనవి.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎంఈవో

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 13:**



కొత్తగూడెం మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలు 2 ఇన్ క్లెయిన్, నేతాజీ,కూలీ లైన్, మేదర బస్తీలను సందర్శించిన యం ఇ ఓ. నూతన విద్య సంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా నేడు శుక్రవారం పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ సందర్శించి అడ్మిషన్ ప్రక్రియ, అక్షరాభ్యాస ప్రక్రియ, బడిబాట కార్యక్రమాలను గురించి వాకబ్ చేశారు. బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్దేశించిన రైతుల్లో కొనసాగించాలని, పాఠశాలలో నమోదు పెంచాలని సూచించారు. అకాడమిక్ వరంగా ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని విశ్లేషించారు.

# మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరిగా పాటించాలి...

**- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరచారి**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 13:**



పాతకొత్తగూడెంలోని జెడ్పీహెచ్ఎస్ ఆనందఖనిలో ఉన్న జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో, జిల్లా లోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ... మధ్యాహ్న భోజనం తయారు చేసే ముందు పాత్రలను పరిశుభ్రంగా కడగాలని, మెనూ ప్రకారమే భోజనం తయారు చేసి, నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలియజేశారు. ఈరోజు శిక్షణలో పాల్గొన్నవారు, తదుపరి కాంప్లెక్స్ స్థాయిలో మిగతా పాఠశాలల వారికి కూడా శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజ శేఖర్, సైదులు, వి.సతీష్ కుమార్, శ్రీనివాస్ రావు, జిల్లా రిసోర్స్ పర్సన్లు గా ప్రధానోపాధ్యాయులు బాబూలాల్, రవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎండీఎం వర్కర్స్ పాల్గొన్నారు.



# భూభారతి ద్వారా భూ సమస్యల పరిష్కారంకు... రైతుల ఆశాభావం...

**అన్నపురెడ్డిపల్లి జూన్ 13(ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో...భూ సమస్యల పరిష్కారంకు రెవెన్యూ శాఖ యంత్రాంగం.రైతులు నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా సుమారు మూడు వేల నుట నాలుగై దరఖాస్తులు శుక్రవారం నాటికి స్వీకరించామని అధికారులు తెలియజేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి సదస్సులు.నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించామని.తహశీల్దార్ కార్యాలయంలో కూడా దరఖాస్తులు స్వీకరించామని పేర్కొన్నారు.భూ సమస్యల దరఖాస్తుల్లో సాదా బైనామా సంబంధిత భూ సమస్యల దరఖాస్తులు అధికశాతం అందాయని వెల్లడించారు.ఎన్నో ఏళ్ల తరబడి జీవనాధారమైన వ్యవసాయ భూముల సమస్యల పరిష్కారంకు నోచుకోలేకపోయామని.భూభారతి కార్యక్రమం ద్వారా సమస్యలు తీరుతాయనే...ఆశాభావంను పలువురు రైతులు వ్యక్తపరిచారు.

# బడి బయట పిల్లలను బడిలో చేర్పించండి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యచందన, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



బడి బయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పించాలని బాల కార్మికులను గుర్తించి బడిలో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యా చందన ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలం అయ్యన్న పాలెం ప్రభుత్వ



ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాసన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారితో కలిసి ఆమె పాల్గొన్నారు తొలుత చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పీఎం శ్రీ పాఠశాల తరగతిగదిని అధికారులు ప్రారంభించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఐదేళ్ల దాటిన ప్రతి చిన్నారిని బడిలో చేర్చేలా అంగన్వాడీ టీచర్లు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య బోధనతో పాటు శిక్షణ పొందిన ఉపాధ్యాయుల చేత బోధన ఉంటుందన్నారు ఉచిత భోజన సదుపాయం పుస్తకాలు దుస్తులు సైతం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్లు సైదులు ఎం ఎం ఓ నాగరాజ శేఖర్ ఎంపీడీవో అశోక్ ఎంఈఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదుల అత్యవసర సర్వసభ్య సమావేశం...

**- విమాన ప్రమాదం మృతులకు బార్ అసోసియేషన్ సంతాపం**

**కొత్తగూడెం లీగల్, జూన్ 13 - ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం లైబ్రరీ హాల్లో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించిన 265 మంది మృతులకు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, మృతుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... మరణం ఎప్పుడు, ఎక్కడ, ఎలాంటి రూపంలో వస్తుందో ఎవరూ చెప్పలేరు. ఇటీవల దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న కొన్ని ప్రమాదాలు ఇందుకు స్పష్టమైన ఉదాహరణలు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం తగిన రీతిలో ఆదుకోవలసిన బాధ్యత వహించాలి. పునరావాసం, నష్టపరిహారం వంటి చర్యలు వెంటనే చేపట్టాలి. భవిష్యత్తులో ఇటువంటి విషాద సంఘటనలు మళ్ళీ జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలి" అని అన్నారు.ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జై గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, ఉప్పు వరుణ్, మాలోత్ ప్రసాద్, కే. చిన్నికృష్ణ, అడపాల పార్వతి తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ నేతను పరామర్శించిన ఏరియా బ్రాంచ్ నాయకులు

**రుద్రంపూర్, జూన్ 13 - ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి నీ పరామర్శించిన కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకులు ఇటీవల వస్త అడవులలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి భూపాలపల్లి ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ గారిని ఆయన నివాసం లో పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ వీరాస్వామి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, సివిల్ పిట్ కార్యదర్శి సందేబోయిన శ్రీనివాస్ , పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, వికె వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్, బండారి మల్లయ్య, మండల



రాజేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.




# అహ్మదాబాద్ దుర్ఘటన విచారకరం... తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసింది.

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 13:**



గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమానానికి ప్రమాదం జరిగి 265 మంది దుర్మరణం చెందడం విచారకరమని,ఈ ఘటన యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంపై కొత్వాల స్పందిస్తూ ప్రమాద ఘటన హృదయ విధారకమని,అత్యంత బాధాకరమన్నారు. విమానయాన చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా దుర్ఘటన జరిగిందన్నారు. ఎలాంటి సంబంధం లేని హాస్టల్ లో భోంచేస్తున్న మెడికోల పై కూడా విధి వక్రించి వారిని చావుకు గురి చేసిందన్నారు. విమాన ప్రయాణికులకు,సిబ్బందికి,మరణించిన మెడికోలకు,కుటుంబాలకు ప్రగాఢ సంతాపం,సానుభూతిని కొత్వాల తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాల్వంచ టౌన్, జూన్ 13:**

రెండవ శనివారం సందర్భంగా 33కేవీ పాల్వంచ ఫీడర్ లైన్‌లో, 33/11 కేవీ పాల్వంచ, 33/11 కేవీ సీతారాంపట్నం సబ్ స్టేషన్‌లలో మరమ్మతులు జరుగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు పాల్వంచ సబ్ స్టేషన్ పరిధిలోగల పాల్వంచ టౌన్ లోని మార్కెట్ ఏరియా, గాంధీనగర్, కరకవాగు, టీచర్స్ కాలనీ మరియు సీతారాం పట్నం సబ్స్టేషన్ పరిధిలోగల పాత పాల్వంచ, నవభారత్, పాలకోయ తండా తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయము కలుగును.వినియోగదారులు సహకరించగలరని మనవి.

# గంగమ్మకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బడిబాట

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 13:**



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామపంచాయతీ గంగమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రంలో గ్రామంలో మూడు సంవత్సరాల నుండి పైబడిన పిల్లలను దగ్గరలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించాలని, అంగన్వాడి కేంద్రం ద్వారా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందించే పోషకాహారం, పిల్లలకు ప్రీ స్కూల్ కార్యక్రమాలు కథలు తెలుగు, ఇంగ్లీషులో బోధన చేయడం జరుగుతుందని పౌష్టికాహారం అందిస్తూ పాటలు బోధిస్తాం పిల్లలారా రారండి అంగన్వాడీ బడులు మీవండి అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్ జ్యోతి, ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ సభ్యులు గర్భిణీలు బాలింతలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ముందస్తు సూచనలతో రెస్క్యూ షెల్టర్లకు వెళ్లాలి**

**- మధిర మండలంలో ముంపు ప్రాంతాల్లో**

**ఎన్‌డిఆర్ఎఫ్ అధికారుల పర్యటన**




మధిర జూన్ 13 ప్రభాతవార్త :

వరదలు సంభవించిన సమయంలో ప్రజలు రెస్క్యూ టీం, అధికారుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర విపత్తుల నివారణ విభాగం(ఎన్ డి ఆర్ ఎఫ్) అధికారులు మండల అధికారులు ప్రజలను కోరారు. శుక్రవారం మధిర మండల పరిధిలో గత ఏడాది కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో సంభవించిన వరదల ఉధృతికి జలమయమైన లోతట్టు ప్రాంతాల లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు సిబ్బంది, మధిర మండల అధికారులతో కలిసి పరిశీలించారు. మధిర పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీ ముస్లిం కాలనీ ప్రాంతాలలో తొలుత పర్యటించిన వీరు ఆయా ప్రాంతాలలో ప్రజలతో ముఖాముఖి సమావేశాలను నిర్వహించారు. భారీ వర్షాలు కురిసే ముందస్తు సమాచారం ఉన్న క్రమంలో ముంపు ప్రాంతాలుగా ఉన్న ఈ ప్రాంతాలలో నివసిస్తున్న వారు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద తాకిడి పెరిగే ప్రాంతాలలో ఉండే ప్రజలు ముందస్తు చర్యల్లో భాగంగా విలువైన వస్తువులు పత్రాలు వాహనాలను అనువైన సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవాలని కోరారు. అలాగే స్థానిక అధికారులు ఇచ్చే ముందస్తు సమాచారం తో తక్షణమే స్పందించి స్థానికంగా ఏర్పాటు చేసే షెల్టర్లకు వెళ్లాలని సూచనలు చేశారు. అనంతరం మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చేరుకున్న అధికార బృందం కట్టలేరు, వైరా నది కలిసే ప్రాంతం లో ప్రతి ఏడాది వరదతాకిరితో పొలాలు ముంపుకు గురి కావడం జరుగుతుందని గుర్తించారు. అలాగే భారీ వర్షాలు కురవడం ద్వారా రెండు నదులకు వరద పోటు ఎత్తితే చిలుకూరు గ్రామంలోని పలు ప్రాంతాలు నీట మునిగిపోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో స్థానిక మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీ తో కలిసి వివరాలను సేకరించి ప్రజలకు సూచనలు చేశారు. ముందస్తు భద్రతా చర్యలు చేపట్టే క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు అధికారుల సూచనలను తక్షణమే పాటించేలా ప్రజలు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు సిబ్బంది, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎండిఓ వెంకటేశ్వర్లు, కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, మధిర పట్టణ సీఐ దోమల రమేష్, రూరల్ సీఐ దొంగరి మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాల రమణ గుప్తా, షేక్ బాజీ, షన్ను, నిడమానూరు వంశీ లతోపాటు పలువురు ఉన్నారు.




## ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంకు మండల విద్యాశాఖ అధికారి హెచ్చరిక

**- యాజమాన్యం వారు అధిక ఫీజులు వసూలు చేయవద్దు**



బోనకల్, ప్రభాతవార్త :

మండలంలోని అన్ని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల ప్రిన్సిపాల్స్ కు, యాజమాన్యం కు మండల విద్యాశాఖ అధికారి పలు సూచనలు చేశారు. ప్రైవేట్ పాఠశాలలు నడువుతున్న యాజమాన్యం వారు విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేయవద్దు ప్రభుత్వం వారు టెక్స్ట్ బుక్స్ లభించే షాపులు గుర్తించినది. వాటి అనుగుణమైన రేట్లు ప్రకారం పిల్లల తల్లిదండ్రులు టెక్స్ట్ బుక్స్ కొనుగోలు చేయవచ్చు పుస్తకాల రూపేనా అధికంగా ఫీజులు వసూలు చేయవద్దుఅడ్మిషన్ టైంలో ఏ తరగతి వారికి ఎంత ఫీజులు నోటీస్ బోర్డ్ లో ఉంచాలి బస్సులు కండిషన్ గా ఉండాలి లైసెన్స్ విధానంలో ఆర్. టి ఓ పర్మిషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండాలి ఫైర్ సర్టిఫికేట్ మరియు పొల్యూషన్ సర్టిఫికెట్స్ విజిట్ అధికారుల సమయంలో అందుబాటులో ఉంచాలి.అర్హత కలిగిన ఉపాధ్యాయులను మాత్రమే బోధనలు ఉపయోగించాలి ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా లేని పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకొని బడును విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించాలి ప్రభుత్వం అనేక రకాల సౌకర్యాలు విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు.నిబంధనలు పాటించని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

బయ్యారం,జూన్13,(ప్రభాతవార్త):

ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులను విక్రయించాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్సై తిరుపతిలు అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట-గంధంపల్లి ఆగ్రోస్, శ్రీదివ్య విత్తన, ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను, ఇన్‌వాయిస్‌లను, రిజిస్ట్రేషన్ పత్రాలను, లైసెన్స్ పత్రాలను, స్టాక్ వివరాలను పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని బిటి3 ప్రతిరకం విత్తనాలను షాపులో నిల్వ ఉంచిన, రైతులకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు విత్తనాలు విక్రయించిన తదుపరి రశీదులను తప్పనిసరిగా ఇవ్వాలని, స్టాక్‌బోర్డు, ధరల పట్టిక రైతులకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. గడువుదాటిన విత్తనాలను విక్రయిస్తే షాప్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**-ఎంపివో సోంలాల్‌నాయక్**



మరిపెడ,జూన్13,(ప్రభాతవార్త):

సీజనల్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని మరిపెడ మండల పంచాయతీ అధికారి సోంలాల్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలోఆయన మాట్లాడుతూ మండలంలోని 48గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలోని ఇంటర్నల్ రోడ్లన్ని రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, సీసాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేతనం నిలుపుదలతో పాటు మెమోలు జారీ చేయడం జరుగుతుందన్నారు. వారి వెంట ఎంపిడివో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## బడిలో చెత్త ట్రాక్టర్ నిలిపివేత

**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

బయ్యారం,జూన్13,(ప్రభాతవార్త):



మండలంలోని బాల్యతండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో తడి,పొడి చెత్త ట్రాక్టర్ నిలిపివేయడంతో పిల్లలకు పాఠాలు చెప్పే గుడిలాంటి బడిని చెత్తమయం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాల్యతండా గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల వర్షాకాల సీజన్‌లో విద్యార్థులు వ్యాదుల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి చెత్త ట్రాక్టర్‌ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## ఉచిత ఇసుక సరఫరాను సద్వినియోగం చేసుకోవాలి

**-తహశీల్దారు కృష్ణవేణి**

మరిపెడ,జూన్13,(ప్రభాతవార్త):

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ తహశీల్దారు కె.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులు గ్రామ కార్యదర్శి, ఎంపిడివో సిఫారసు లేఖతో కార్యాలయానికి వచ్చి ట్రాక్టర్ నెంబర్ సమర్పిస్తే వారికి కూపన్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 600గజాల లోపు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రెడ్డిమల్ల శరత్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల అప్పగింత

కాటారం, జూన్ 13, (ప్రభాతవార్త



కాటారం మండలంలో ముగ్గురు వ్యక్తులు పోగొట్టుకున్న తమ సెల్‌ఫోన్‌లను శుక్రవారం కాటారం ఎస్సై మ్యాక అభినవ్ వారికి తిరిగి అప్పగించారు. వారు తెలిపిన వివరాల మేరకు..గారెపల్లి గ్రామానికి చెందిన సామ బాలచందర్‌కు చెందిన సామ్‌సంగ్ గెలాక్సి ఎం21, కాటారంకు చెందిన తిరుపతి సింధూజ వివో మొబైల్ అదేవిధంగా పోతుల్వాయి గ్రామానికి చెందిన చల్ల రవీందర్ యొక్క వివో మొబైల్‌లను నూతన పోర్టల్ ద్వారా కనుక్కొని తిరిగి వారికి అప్పగించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మొబైల్ ఫోన్ల బాధితులు పాల్గొన్నారు.

## అన్ని హామీలు నెరవేరుస్తాం

**- సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐఎన్‌టీయూసీ సభ్యత్వం తీసుకోవాలి**

**- ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ త్యాగరాజన్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :

సింగరేణి ఎన్నికల ముందు ఇచ్చిన అన్నిహామీలను నెరవేరుస్తామని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో జరిగిన ఫిట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ ఎల్లవేళలా పోరాడుతుందని ప్రతినిత్యం సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి, కనీసవేతనాల సలహాకమిటీ చైర్మన్ బి.జనక్‌ప్రసాద్ కృషిచేస్తున్నారన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐఎన్‌టీయూసీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించిన ఘనత తమ యూనియన్‌దేనన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం వల్లనే బోనస్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్, ఐఎన్‌టీయూసీ రీజనల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, అబ్దుల్ రవూఫ్, బానోత్ కృష్ణ, మల్లికార్జున్, సంతోష్, చరణ్, జంపాల శ్రీనివాస్, సీహెచ్ అశోక్, టి.శ్రీనివాస్, శ్యాంవర్మ, అజిత్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ ఆహ్వాన సంఘం సమావేశం

మధిర, జూన్ 13 ప్రభాతవార్త:

జూలై 19, 20 తేదీల్లో మధిరలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్బులో సన్నాహక ఆహ్వాన కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి, ఎం ఏ రహీం తెలిపారు. ఈ సమావేశం కు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ , రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

## స్థాయికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవు

**-జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్13,(ప్రభాతవార్త):

ప్రథమ చికిత్స చేసే ఆర్.ఎం.పిలు స్థాయికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దోర్నకల్ మండలంలో సర్వర్, మసూద్‌లు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న చికిత్స వివరాలను పరిశీలించి ఎలాంటి అర్హతలు లేకుండా రోగులకు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, యాంటి బయోటిక్‌లు, సెలైన్ బాటిల్ ఎక్కించే ఐ.వి స్టాండ్‌లను గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డియం అండ్ హెచ్‌వో మాట్లాడుతూ ఈ కేంద్రాలపై స్థాయికి మించి వైద్యం చేస్తున్నారని అనేక ఆరోపణలు రావడం జరిగిందని వారు అందించే వైద్యం ద్వారా అనేకమంది రోగాల పాలవుతున్నారని ఈ తనిఖీలు చేపట్టామన్నారు. రానున్న కాలంలో మరిన్ని దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట జిల్లా ఉప మాస్‌మీడియా అధికారి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్‌లు అనిల్, రాకేష్‌లు ఉన్నారు.

# విద్యుత్ సంస్థ ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం కల్పించాలి

**-ఎమ్మెల్యేకు విద్యుత్ ఉద్యోగుల సంఘం వినతి**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

విద్యుత్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం (జేఏసీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సభ్యులు శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమకి పెన్షన్ సౌకర్యం కల్పించవలసిందిగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. 1999 నుంచి 2004 మధ్యకాలంలో విద్యుత్ సంస్థలో చేరిన ఉద్యోగులకు తమకు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని అనేకసార్లు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే, ఎంపీలకు వినతిపత్రాన్ని సమర్పించడం జరిగిందని అన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు .. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిల దృష్టికి తీసుకువెళ్తానని, త్వరలోనే తమ ప్రభుత్వం తీపి కబురు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఈ కే.జీవన్ కుమార్, ఓసీ అసోసియేషన్ తరపున భద్రాచలం ఏడీఈ టీ. వేణు, డిప్లమా అసోసియేషన్ తరపున కే.రాజారావు, 1104 యూనియన్ జిల్లా అధ్యక్షులు అశోక్, 327 యూనియన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, సీఐటీయూ యూనియన్ ఎన్‌పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ వెంకటరాజు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జిల్లా నాయకులు ఉదయ్ రత్నకుమార్, ఇతర అసోసియేషన్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో టీడబ్ల్యూజేఎఫ్ తృతీయ జిల్లా మహాసభలు

**-రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి**



**చర్ల, ప్రభాతవార్త :**

జూలై 12,13 తేదీలలో భద్రాచలం పట్టణంలో టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ కర్ర అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చర్ల మండల కేంద్రంలో జరిగిన తృతీయ మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే తృతీయ మహాసభల సందర్భంగా 12వ తేదీన జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక జర్నలిస్ట్ యూనియన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి జర్నలిస్టులకు అండగా నిలిచి జర్నలిస్టుల హక్కులను సాధించిందన్నారు. భద్రాచలంలో ఘనంగా నిర్వహించనున్న తృతీయ మహాసభల విజయవంతానికి యూనియన్ సభ్యులతో పాటు, ప్రతి ఒక్కరు తమ వంతుగా సహాయ సహకారాలు అందించి విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, కోశాధికారి దొడ్డి హరినాధ వర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో తన కుమార్తెను చేర్పించిన హెచ్ఎం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో నడుపబడుచున్న దుమ్ముగూడెం మండలం పాఠశాల నారాయణ రావు పేటలో గల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీ పై వచ్చిన పాఠశాల హెచ్ఎం కుంజా శ్రీనివాసరావు తన కుమార్తె ను ప్రైమరీ విభాగం లో 4వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ... గత విద్యా సంవత్స రంలో పాఠశాలలో జరిగిన అనేక కార్యక్రమాలు భోజన వసతి, ఆటలు పాటలతో చదువు చెప్పే ఉపాధ్యాయుల విధానం నా కుమార్తెను ఎంతగానో ఆకట్టుకుందని, దీంతో శుక్రవారం బడిబాటలో భాగంగా లఅక్షరాబ్యాసం చేయించడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాలలో చేరిన విద్యార్థినికి తోటి విద్యార్థినిలు పూలబొకేతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వేష్ దొర, నాగభూషణం, కోటేశ్వరరావు, మల్లం వెంకటేష్, మల్లయ్య, వీరయ్య, కళ్యాణి, సుభద్ర, హరిలాల్, సురేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా అమ్మమాట .. అంగన్‌వాడిబాట కార్యక్రమం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల సెక్టార్ పెద్దనల్లబెల్లి అంగాన్‌వాడి కేంద్రం -2లో శుక్రవారం అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం శుక్రవారం విస్తృతంగా సాగింది.కార్యక్రమంలో భాగంగా ఆటపాట పాడి అంగన్వాడి ముద్దు ప్రైవేట్ వద్దు .. అమ్మ ప్రేమని ఇస్తుంది అంగన్వాడి పిల్లల విద్యకు మొదటి అడుగు వేయిస్తుంది అంటూ తదితర నినాదాలు చేశారు. తమ తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అనంతరం ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో బాలలకు పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో ఎగ్ బిర్యానీని పిల్లలకు తల్లులకు పెట్టారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ కే.సుశీల అంగన్వాడీ టీచర్ ఎం.యమునా, ఆయా ఐ.నీలవేణి తదితరులు పాల్గొన్నారు.



# జీసీసీ డీఆర్‌డీపో ప్రారంభం

**-ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం చిన్న నల్లబల్లి గ్రామంలో గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిఆర్ డిపోను శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మారుమూల గిరిజన ప్రాంతంలో గిరిజనులకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో డిపోను ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామస్తులకు నిత్యవసర సరుకులు విక్రయశాలను సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాల పేరుతోఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు

**-జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం**

**చర్ల, ప్రభాతవార్త :**

చర్ల మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ.. చర్ల మండలంలో తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రభుత్వ పథకాల పేరుతో కొన్ని ఎస్టీ బోగసు సర్టిఫికెట్లు మంజూరు అయ్యాయని ఆరోపించారు. గతంలో కొన్ని భోగస్ సర్టిఫికెట్లు మీద ఫిర్యాదులు చేసి ఉన్నామని, వాటిపై కూడా పూర్తిస్థాయి విచారణ జరగలేదని, అందులో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతూ లబ్ధి పొందుతున్నారని, అలాంటి వారిపై కూడా త్వరలో పూర్తిస్థాయిలో విచారణ చేసి ఫిర్యాదులు చేస్తామని అన్నారు.రెవెన్యూ అధికారులు ఒక సర్టిఫికెట్ మీద గ్రామాలలో పెద్దల సమక్షంలో వారి యొక్క వంశవృక్షం పరిశీలన చేసి సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ దొర, తెల్లం జగపతి, మండి కోటేశ్వరరావు, శ్యామల రాజు పాల్గొన్నారు.



# టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన నేతలకు ఘన సన్మానం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్యకు చెందిన భద్రాచలంలోని క్యాంపు కార్యాలయంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఇటీవల ఏఐసిసి ద్వారా నియమితులైన నల్లపు దుర్గాప్రసాద్, మోతుకురి ధర్మారావు, నాగ సీతారాములును శుక్రవారం పొదెం వీరయ్య ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ .. కొత్త బాధ్యతలలో నాయకులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**భూ భారతి చట్టంపై అవగాహన**

**కల్పించిన అదనపు కలెక్టర్**




*ఖమ్మం, జూన్ 13, ప్రభాత వార్త :*
ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి!! మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య,!!వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

**సర్క్యులర్లు జారీ చేసిన**

**జిల్లా విద్యాశాఖ**

**ఇంటర్ విద్యాశాఖ అధికారులు**

**టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) కృషితో**

**జర్నలిస్టు పిల్లలకు లబ్ధి**



*ఖమ్మం జూన్13, ప్రభాత వార్త :*



ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె రవిబాబు స్పందించారు. 2025 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, ఎయిడెడ్ విద్య సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె రవిబాబు శుక్రవారం సర్క్యులర్ ను జారీ చేశారు. తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్క్యులర్ కాపీలను పంపించారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు. జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్క్యులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు రాయితీని పొందాలని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

# ఖమ్మం కమీషనరేట్ పరిధిలో మొబైల్ ఫోన్లు రికవరీ

**పోగొట్టుకున్న బాధితులు 22 76మంది**

**వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ**

*క్రైమ్ ఖమ్మం జూన్ 13 ప్రభాతవార్త :*
ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 22 76 మొబైల్ ఫోన్లను రికవరీ చేసామని, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ కే ఆర్కే ప్రసాదరావు తెలిపారు, శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో మొబైల్ ఫోన్లో పోగొట్టుకున్న 13 మంది బాధితులకు అప్పగించారు సెంట్రల్ ఎక్విమెంట్ మెంట్ ఐడెంటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అందజేశారు, చోరీకి గురైన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వాడితో కలిపి సి ఈ ఐ ఆర్ పోర్టల్ నుండి ఫిర్యాదు చేయడంతో అట్టి ఫోన్ చేసి ఐపీసీలు బృందం రికవరీ చేశారు సునీల్ దత్ సూచనలతో సుమారు నాలుగు లక్షల విలువచేసే 13 ఫోన్లను ట్రేస్ చేసి యజమానులకు ఈ సందర్భంగా అప్పగించారు,




ఒక్కొక్క మొబైల్ ఫోన్ విలువ 50000 నుండి 10000 రూపాయల 15 ట్రాక్ చేయడం జరిగింది, ఇప్పటివరకు కమిషనర్ పరిధిలో 44 83 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వాటిలో సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాక 22 76 ఫోన్లో ట్రాక్ లో గుర్తించి రికవరీ చేశారు, ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయింది, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న నగదు లావాదేవులు చేయాలన్న మొబైల్ ఫోన్ మీదనే ఆధారపడే అంత ప్రాధాన్యత సంతరించుకుంది, మొబైల్ ఫోన్లు ఎక్కడైనా పోగొట్టుకున్న చోరీకి గురైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టతరమవుతుంది, పోయిన ఫోన్లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాలను ఇప్పటికే వివిధ రకాల సాంకేతిక అంశాలను ఉపయోగించింది, సెల్ఫోన్లో రికవరీలో కీలకంగా వ్యవహరించిన ఐటీ సెల్ ఎస్ఐ సత్యనారాయణ టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు




## 51,5258 డివిజన్లలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పంపిణీ

*ఖమ్మం కార్పొరేషన్ జూన్ 13 ప్రభాతవార్త*



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 51,52,58 డివిజన్ల నందు శుక్రవారం స్థానిక లబ్దిదారులకు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సిఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. పువ్వాడ వరలక్ష్మి ్మ, మహ్మద్ ఆదిల్ పాషా, చింతమల్ల సుమ, వద్దినేని రవీందర్, పోలబోయిన సత్యవతి6 మరియు లింగం రమాదేవి తదితర లబ్దిదారులకు కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, తోటకూర శివయ్య చెక్కులు పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ఆశయ్య, కరుణ, బేబీ, నాంపల్లి శంకరయ్య మరియు బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

*తల్లాడ, జూన్ 13, ప్రభాతవార్త*



మండల పరిధిలోని నారాయణపురం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం నందు శుక్రవారం ప్రధాన మంత్రి ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రత్నమనోహర్ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్ మహేశ్వరరావు వ్యాధి లక్షణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, టిబి నోడల్ అధికారి పెద్ద పుల్లయ్య, పంచాయితీ ఈఓ కృష్ణారావు, టీబీ చికిత్స సూపర్వైజర్ వై. సురేష్, టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఆర్. సంజీవ్‌కుమార్, టిబి అలర్ట్ ఇండియా జిల్లా ప్రోగ్రామం కోఆర్డినేటర్ వెంకట్, ప్రభాకర్, ఎఎన్ఎం మరియమ్మ, అరుణిమ, ఆశా కార్యకర్తలు, లింక్ వర్కర్స్ పాల్గొన్నారు.

## విత్తన, ఎరువుల దుకాణాల తనిఖీలు

*తల్లాడ, జూన్ 13, ప్రభాతవార్త*

సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు డి. శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ ఎరువుల డీలర్లకు పలు సూచనలు చేశారు. విత్తనాలను అనుమతి ఉన్న కంపెనీల నుండి తెచ్చుకోవాలని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విత్తనాలు అమ్మకాలు జరపాలని, సీడ్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్స్ నిర్వహించాలని సూచించారు. ఎరువులను పీఓస్ మెషిన్ ద్వారా అమ్మకాలు జరపాలని, తప్పనిసరిగా ఓ ఫామ్స్ లైసెన్స్ యందు జతపరచుకోవాలని ఎరువుల డీలర్స్ కు సూచించారు.



# మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(ఐఈడీ) బొజ్జా రవి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శుక్రవారం జీఎం(ఐఈడీ) బొజ్జా రవి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇటీవల జీఎం(ఐఈడీ)గా బాధ్యతలు చేపట్టి మొదటిసారి మణుగూరు ఏరియాకు విచ్చేసిన సందర్భంగా బొజ్జా రవిని స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, పర్చేజ్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, క్వాలిటీ ఆఫీసర్ నాగరమేష్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్ఈ పాత్రుడు, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్, ఐటీ మేనేజర్ సాయిల సురేష్, అవినాష్, సింగు శ్రీనివాస్, ప్రవీణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో ఎస్సీల పోస్టులను భర్తీ చేయాలి

**- చీఫ్‌లైజనింగ్ ఆఫీసర్, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :**

రోస్టర్ విధానంలో భాగంగా సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న ఎస్సీ పోస్టులను ఎస్సీ అభ్యర్థులతోనే భర్తీచేయాలని చీఫ్‌లైజనింగ్ ఆఫీసర్, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫిరెన్స్ హాలు నందు ఎస్సీ రోస్టర్ పరిశీలన కమిటీతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ ఉద్యోగులకు కేటాయించిన పదవులను వారితోనే భర్తీచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రోస్టర్ విధానం అమలులో కొన్ని సలహాలు, సూచనలు అందజేశారు. ఏరియాలో ఎస్సీ ఉద్యోగులకు ప్రమోషన్లు అమలుచేస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత ఏరియాలో అమలుచేస్తున్న రోస్టర్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డాక్టర్ ఇ.రాజేశ్వర్, ఎంవీ రావు, ఆంతోటి నాగేశ్వరరావు, ఎం.నర్సింహారావు, సింగు శ్రీనివాస్, ప్రవీణ్, మేకల ఈశ్వర్‌రావు, ఎస్.కుమారస్వామి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# అన్ని హామీలు నెరవేరుస్తాం

**- సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐఎన్‌టీయూసీ సభ్యత్వం తీసుకోవాలి**

**- ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ త్యాగరాజన్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :**

సింగరేణి ఎన్నికల ముందు ఇచ్చిన అన్నిహామీలను నెరవేరుస్తామని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో జరిగిన గేట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ ఎల్లవేళలా పోరాడుతుందని ప్రతినిత్యం సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి, కనీసవేతనాల సలహాకమిటీ చైర్మన్ బి.జనక్‌ప్రసాద్ కృషిచేస్తున్నారన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐఎన్‌టీయూసీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించిన ఘనత తమ యూనియన్‌దేనన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం వల్లనే బోనస్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్, ఐఎన్‌టీయూసీ రీజనల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, అబ్దుల్ రవూఫ్, బానోత్ కృష్ణ, మల్లికార్జున్, సంతోష్, చరణ్, జంపాల శ్రీనివాస్, సీహెచ్ అశోక్, టి.శ్రీనివాస్, శ్యాంవర్మ, అజిత్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి

**- సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :**

ఈ నెల 26వ తేదీన జరగనున్న సీపీఐ మణుగూరు మండల, పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్ గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన అన్నిహామీలు అమలుచేయాలని, మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న జరిగే మండల, పట్టణ మహాసభలకు సీపీఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కె.షాబీర్‌పాష, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బి.అయోధ్యాచారిలు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఆదర్శ రాములు, వంగా రాములు, నాగేశ్వరరావు, సుశీల, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# రాజీమార్గమే.. రాజమార్గం..

**- జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి**

**- కరకగూడెం ఎస్ఐ పివిఎన్ రావు**

**కరకగూడెం, ప్రభాతవార్త:**

జాతీయ లోక్‌అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కరకగూడెం ఎస్ఐ పివిఎన్ రావు పిలుపునిచ్చారు. జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోర్టుల్లో ఎప్పటి నుంచో ఉన్న కేసులను రాజీ చేసుకుని, కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోక్ అదాలత్ పనిచేస్తుందన్నారు. అధిక సంఖ్యలో క్రిమినల్, సివిల్, బ్యాంకులకు సంబంధించి కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు.






# అమ్మమాట అంగన్వాడీ బాట

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :**



మణుగూరు ప్రాజెక్టు పరిధిలోని శివాజీనగర్, మణుగూరు-4 అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో పి.జయలక్ష్మి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలన్నారు. అనంతరం అంగన్వాడీలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జి.సుశీల, టీచర్లు సుజాత, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాల్లో దోమలమందు స్ప్రే

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :**



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అశోక్‌నగర్, బాలాజీనగర్, సుందరయ్యనగర్, రాజీవ్‌గాంధీనగర్, లంకమల్లారం గ్రామాల్లోని వసతిగృహాల్లో దోమలమందు స్ప్రేచేశారు. వసతిగృహాల్లో సీజనల్‌వ్యాధులు ప్రబలకుండా, మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా స్పెషల్‌గా దోమలమందు పిచికారీ చేయడం జరిగిందని డాక్టర్ నిషాంత్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది వీరస్వామి, రాంప్రసాద్, కృష్ణ, సుమ, విజయ, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21, 22 తేదీల్లో టీయూసీఐ రాష్ట్ర మహాసభలు

**- టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :**

ఈ నెల 21, 22 తేదీల్లో నిజామాబాద్‌లో టీయూసీఐ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు ఆయూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం మహాసభలకు సంబంధించిన పోస్టరును మణుగూరులో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభలకు మణుగూరు ఏరియా నుంచి సింగరేణి కార్మికులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మణుగూరు ఏరియా బ్రాంచి అధ్యక్షులు వి.జానయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి



భూపాలపల్లి, జూన్ 13, (ప్రభాతవార్త)

సింగరేణిలో డిప్యూటేషన్ పై సెక్యూరిటీ భాగంలో చేరిన మహిళ ఉద్యోగులు సమర్థవంతంగా పనిచేయాలని భూపాలపల్లి ఏరియా యాక్టింగ్ జనరల్ మేనేజర్ ఎస్ కవీంద్ర అన్నారు. శుక్రవారం భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో నూతనంగా నియమించిన డిప్యూటేషన్ పై వచ్చిన ఎస్ అండ్ పిసి మహిళ ఉద్యోగులకు విధి,విధానాలపై యాక్టింగ్ జెండర్ మేనేజర్ కవీంద్ర దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జీఎం మాట్లాడుతూ నూతనంగా విధులకు చేరిన ఎస్ అండ్ పిసి మహిళ ఉద్యోగులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో ఎస్ సి డబ్ల్యూ ఏ మహిళా ఉద్యోగులు మొత్తం 92 మంది ఉన్నారని అందులో ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ కు డిప్యూటేషన్ పై 11 మంది మహిళా ఉద్యోగులను తీసుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. మహిళా ఉద్యోగులు ఎలాంటి పని అయినా చేయగలరని నిరూపించారని, గనుల మీద కూడా కష్టతరమైన పనులను చేశారని, ఇప్పుడు అవకాశం గా ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్లో నూతనంగా విధులు నిర్వహించడానికి 11 మంది మహిళా ఉద్యోగులు ముందుకు రావడం శుభ సూచకమని, ఆయన తెలిపారు. ముందుగా ఈ మహిళలో ఉద్యోగులను ఏరియాలోని అన్ని డిపార్ట్మెంట్లలో సెక్యూరిటీ గా నియమించడం జరుగుతుందని, తద్వారా వీళ్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి మనోధైర్యాన్ని నింపడానికి వృత్తి నియమాలను పాటించడానికి స్థానిక జీవి టిసి లో శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. ఉద్యోగులు సెక్యూరిటీ లో రాణించాలంటే శారీరకంగానే కాక మానసికంగానూ దృఢంగా ఉండాలని మరియు మంచి పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమ అనంతరం ఉద్యోగులకు డిపార్ట్మెంట్ డ్రెస్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో డాక్టర్ పద్మజ, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ మరియు మహిళా సెక్యూరిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ టౌన్,జూన్13,(ప్రభాతవార్త)



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డిప్యూటీ డియంహెచ్వో డాక్టర్ ప్రమీల రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి వచ్చిన తర్వాత కాకుండా వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి గుంటలు లేకుండా చూడాలన్నారు. నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేయడం వలన దోమల పెరుగుదల లార్వాను అరికట్టవచ్చున్నారు. వర్షాకాల సీజన్‌లో వేడివేడి పదార్థాలను, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను అరికట్టడానికి వైద్యులు, వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, వడ్డేబోయిన శ్రీనివాస్, పురుషోత్తం, శ్రీనివాస్, సక్కుబాయి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యానికి మేలు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త)

ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిలాల్ల అధనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పో, కె.వీరబ్రహ్మాచారిలతో కలిసి యోగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక సంక్షేమానికి తోడ్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ శ్రావణ్ కుమార్, డివై ఎస్.వో జ్యోతి, యోగా ఇన్స్ట్రక్టర్ డాక్టర్ హేమసుందర్, కమల్,



## మహబూబాబాద్ నియోజకవర్గానికి 150కోట్ల నిధులు మంజూరు

**-ముఖ్యమంత్రిని సన్మానించిన ఎమ్మెల్యే మురళీనాయక్**

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ నియోజకవర్గానికి 150కోట్ల నిధులు కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అడిగిన వెంటనే కేసముద్రం మున్సిపాలిటి అభివృద్ధికి రూ.100కోట్లు, మహబూబాబాద్ మున్సిపాలిటి అభివృద్ధికి 50కోట్ల నిధులు మంజూరు చేసినందున రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మహబూబాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు గురించి అడుగగా ముఖ్యమంత్రి, ప్రభుత్వ సలహాదారు సానుకూలంగా స్పందించి త్వరలో అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అంగన్‌వాడిలోనే చిన్నారులకు అత్యధిక పోషకాలు

**-మద్దులపల్లిలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట**

కాటారం, జూన్ 13, (ప్రభాతవార్త)



అంగన్ వాడీ కేంద్రాల్లోనే చిన్నారులకు అత్యధిక పోషకాలు అందుతాయని అంగన్ వాడీ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని మద్దులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్ అంగన్‌వాడీ నుండే ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరాల నుండి 5సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలకు సంపూర్ణ పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ డోలి స్వరూప, ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు అజ్మీర గోపి నాయక్, ఉపాధ్యాయులు రేపాల వేణు గోపాల్, సిఆర్పీ తిరుపతి రెడ్డి, అంగన్‌వాడీ హెల్పర్ ఉషోదయ, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఏజెన్సీలో నాణ్యమైన విద్య అందిస్తున్న మార్గదర్శిని..

**- ఎమ్మెల్యే కోరం**

ఇల్లందు అర్బన్, జూన్ 13, (ప్రభాతవార్త)



ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందులో మార్గదర్శిని స్కూల్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని 14వ నెంబర్ బస్తీలో గల మార్గదర్శిని హై స్కూల్ నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. చక్కటి విద్యా బోధనతోనే విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు పడతాయన్నారు. ముఖ్యంగా ఫీజులు కట్టలేని పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడం సంతోషకరమన్నారు. మార్గదర్శిని పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవడమే ఈ పాఠశాల విద్య బోధనకు నిదర్శనమని తెలిపారు. మార్గదర్శిని పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉండడం గర్వకారణమన్నారు. మార్గదర్శిని పాఠశాలలో విద్యతో పాటు సత్ప్రవర్తన, పెద్దలను గౌరవించడం వంటివి నేర్పించడం జరుగుతున్న దన్నారు. అంతకుముందు పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్గదర్శిని పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబులకు గురువులైన బొగ్గారపు రామయ్య, సుంకర బోయిన సత్యనారాయణ లను ఎమ్మెల్యే, యాజమాన్యం శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబు, కొంగర బ్రహ్మం, దమ్మాలపాటి నాగేంద్రబాబు, కృష్ణార్జున రావు, టెస్మా రాష్ట్ర నాయకుడు తుమ్మలపల్లి ప్రసాద్, టెస్మా డివిజన్ అధ్యక్షుడు వెంకటస్వామి, హైదరాబాద్ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డా. సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్

ఇల్లందు టౌన్, జూన్ 13, (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ శానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గర్ల్స్ హై స్కూల్, చింతచెట్ల బడులను సందర్శించి పిచ్చి మొక్కలను సిబ్బందితో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య, జవాన్ ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.



## శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి..

కూసుమంచి, జూన్ 13 (ప్రభాతవార్త) :



మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్యకారులకు జరుగుతున్న చేపల పట్టుబడి, ప్యాకేజింగ్, నిల్వ, రవాణా పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. శుక్రవారం కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, నాగర్ కర్నూల్, సూర్యాపేట, మెదక్, కరీంనగర్, కొమురం భీం ఆసిఫాబాద్, వరంగల్, జనగాం, సిరిసిల్ల జిల్లాల (09 జిల్లాలు) నుంచి 30 మంది మత్స్య రైతులు హాజరైనారు. ఈరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి. శివప్రసాద్ జిల్లా మత్స్యశాఖ అధికారి ఖమ్మం మాట్లాడుతూ... ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని మన తెలంగాణ మత్స్య రైతులు నేర్చుకొని మత్స్య రంగంలో అన్ని రకాలుగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఎం. వెంకటేశ్వర్లు జిల్లా మత్స్య సహకార సొసైటీ చీఫ్ ప్రమోటర్, మాట్లాడుతూ..ఈ పాలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఎంతో శ్రమకూర్చి, నిబద్ధతతో, ఒక ప్రణాళికబద్ధంగా ఈ కార్యక్రమాలను రూపొందించి మన తెలంగాణ మత్స్య రైతులను, మత్స్యకారులను చేపల పెంపకంలో ఎంతో ధైర్యంగా ముందుకు సాగేలా చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఆర్. సీతాపూర్, పరలకేముండి, గజపతి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం మాట్లాడుతూ..మన తెలంగాణ మత్స్య రైతులు చేపల పట్టుబడి, నిల్వతో పాటు చేపలతో తయారయ్యే విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి కూడా తెలుసుకొని, వాటి తయారీని నేర్చుకొని, దాన్ని ఒక వ్యాపారంగా మార్చుకొని తమ తమ జీవితాల్లో ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క రైతు చేపల పట్టుబడి, ప్యాకేజింగ్ నిల్వ పద్ధతులలో మంచి నైపుణ్యం సాధించి ముందుకు సాగాలని కోరారు. అనంతరం హాజరైన శాస్త్రవేత్తలంతా రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. చివరిగా ప్రశంస పత్రాలను మత్స్య రైతులకు అందించారు.




## అసంక్రమణ వ్యాదులపై సమీక్ష సమావేశం

మహబూబాబాద్ టౌన్,జూన్13,(ప్రభాతవార్త):

జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో అసంక్రమణ వ్యాదులపై నర్సింగ్ ఆఫీసర్లతో శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30సంవత్సరాలు పైబడిన ప్రజలకు రక్తపోటు, దయాబెటిక్ వ్యాదుల స్క్రీనింగ్ చేసి ఎవరైనా నిర్ధారించబడితే వారికి క్రమం తప్పకుండా మందులను వాడేలా అవగాహన కల్పించాలని, టెలి మానస్ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులకు స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా కౌన్సిలింగ్ చికిత్సలను అందించాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్‌రావు, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, ఎన్‌హెచ్‌ఎం డిడిఎం సామిత్, సూపర్‌వైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

అశ్వారావుపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టంపై శుక్రవారం మండలంలోని రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు జరిగాయి. మండల పరిధిలోని పాతరెడ్డిగూడెం, ఆసుపాక గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులు రైతుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు గాను ప్రభుత్వం ఈ సదస్సులు ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇదిలా ఉండగా రెండు గ్రామల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా పలు సమస్యలపై 309 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ రామకృష్ణ పేర్కొన్నారు.

## ముంపు నివారణకు చర్యలు

దమ్మపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :



ప్రతి సంవత్సరం వర్షాకాలంలో గాయత్రి నగర్, పశువైద్యశాల, ప్రధాన రహదారి ముప్పునకు గురవుతుంది. ఈ విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ముంపుకు గురవుతున్న పశు వైద్యశాల గాయత్రి నగర్ ప్రధాన రహదారి నివారణకు చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి, డి ఈ ప్రకాష్ కు ఆదేశించారు. ఆర్ అండ్ బి ఏఈ రామశెట్టి శ్రీనివాసరావు తన సిబ్బందితో ముంపు ప్రాంతాన్ని శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముంపుకు గురికాకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్ అండ్ బి అధికారులు మీడియా ప్రజలకు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులతో పాటు అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల అచ్యుతరావు, గ్రామస్తులు ఉన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

దమ్మపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :



రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు. దమ్మపేట ప్రాజెక్ట్ పరిధిలోని నాచారం సెక్టార్ గున్నేపల్లి గ్రామపంచాయతీ లోని గట్టుగూడెం 1,2 మరియు గున్నేపల్లి అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని దమ్మపేట ప్రాజెక్ట్ అధికారిని ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 3సంవత్సరాలు నిండిన పిల్లల్ని పూర్వప్రాథమిక విద్యకు అర్హులు అని వారికి అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. పూర్వప్రాథమిక ప్రాముఖ్యత గురించి తల్లులకు ఐసిడిఎస్ అధికారిని హేమసత్య వివరించారు. యుక్తవయసు బాలికలకు పల్లిచిక్కీలను అందజేయడం జరిగింది. యుక్తవయసు బాలికలకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్ వైజర్, రఘుపతి, తల్లులు, యుక్తవయసుబాలికలు, అంగన్వాడీ టీచర్లు, జె. విజయకుమారి, జి.కవిత డి. కస్తూరి పాల్గొన్నారు.




## సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

అశ్వారావుపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త:



ఈనెల 16వ తేదీన జరుగు సిపిఐ అశ్వారావుపేట మండల మహాసభను జయప్రదం చేయాలని నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మండల మహాసభలో నూతన కార్యదర్శిని, మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో మండల కార్యవర్గ కార్యాచరణ ఏ విధంగా ఉండాలి అనే ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా లోకల్ బాడీ ఎలక్షన్స్ సమీపిస్తున్న తరుణంలో ఈ మండల మహాసభ ప్రాధాన్యత సంతరించుకుందని కావున మండలంలోని ప్రతీ ఒక్క సిపిఐ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, టౌన్ సెక్రటరీ నూకారపు విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల విభజన ప్రక్రియను పరిశీలించిన అధికారులు



అశ్వారావుపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల విభజన ప్రక్రియను శుక్రవారం క్షేత్రస్థాయిలో అధికారులు సందర్శించి పరిశీలించారు. వార్డుల విభజన ప్రత్యేక అధికారి, మధిర మున్సిపల్ కమీషనర్ ఎ సంపత్‌లు పట్టణంలో పర్యటించి వివరాలు సేకరించారు. ఈక్రమంలో వార్డుల విభజనపై స్థానికుల నుండి వచ్చిన ఫిర్యాదులు, వార్డుల విభజనలపై ఆరా తీశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల విభజనపై పట్టణ ప్రణాళిక అధికారి వలసాల శ్రీనివాసరావుతో చర్చించి పలు సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అశ్వారావుపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త:

మండలంలోని వినాయకపురం 33/11కెవి సబ్ స్టేషన్ మరమ్మత్తుల నేపధ్యంలో నేడు అనగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినాయకపురం సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా నారాయణపురం, గంగారం సబ్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు సహకరించాలని అన్నారు.

## తండాలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాల

*కారేపల్లి జూన్ 13 ప్రభాతవార్త*

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా పంచాయతీసామ్య తండా గ్రామం నందు శుక్రవారం ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా ఆలయ చైర్మన్ ధారావత్ కళ్యాణ్, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి కి ఘనంగా బోనాలను సమర్పించారు. వార్షికోత్సవ సందర్భంగా ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి అమ్మవార్లకు డప్పు వాయిద్యాలు డీ జె లతో నృత్యాలు చేసి మహిళలు అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి పోతురాజులకు బలిహారణ కార్యక్రమాలను నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణదాతకు ఘన సన్మానం...ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణమునకు సామ్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ వెంకట్రాం అరుణ దంపతుల కుమారుడు గుగులోత్ అనిల్ దంపతులు ఆలయ నిర్మాణం కొరకు లక్ష 16 రూపాయలను దాతగా ప్రకటించగ వారి కుటుంబ సభ్యులను శుక్రవారం ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణమునందు గ్రామస్తుల సమక్షంలో దేవస్థాన కమిటీ



ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు కోశాధికారి రాంబాబు , వైస్ చైర్మన్ లావుడియా నాగేష్, గుగులోత్ రాజేష్,వాంకుడోత్ మహేష్ ,లకావత్ బన్సీలాల్, గుగులోత్ కిరణ్ కుమార్,గుగులోత్ సంతోష్ గ్రామ పెద్దలు బానోతు రాందాస్ ,గుగులోతు బిక్కులాల్ ,వాంకుడోత్ బాబా ,పీకల , భూక్య లాలూ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# కార్పొరేట్ స్థాయికి దీటుగా ఇంటర్ విద్యా బోధన

*కారేపల్లి జూన్ 13 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్య బోధన కొనసాగించడమే కాకుండా ఇంజనీరింగ్ ఎన్ఐటి పీహెచ్డీ బీఎస్సీ నర్సింగ్ వంటి కోర్సులలో విద్యార్థులు తమ ప్రతిభను కనపరుస్తూ సీట్లు సాధించి ఉన్నత స్థానాలు పొందుతున్నారు 1982 వ సంవత్సరంలో ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు సాధించడం విశేషం గతంలో విద్యార్థులకు టాయిలెట్లు లేక పడుతున్న ఇబ్బందులను పోస్టు కార్డు ద్వారా హైకోర్టు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించడమే కాకుండా అన్ని ప్రభుత్వ కళాశాలలకు మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించడం కారేపల్లి విద్యార్థుల ఘనతగా చెప్పవచ్చు ఇంటర్ విద్యకు మంచి గుర్తింపు తేవడమే కాకుండా నేటికీ తరగని విలువలతో ఆదర్శంగా నిలుస్తున్న వైనం ఇది ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రముఖ వ్యక్తులు గా గుర్తింపు పొందడమే కాకుండా ఉన్నత ఉద్యోగులుగా దేశ విదేశాల్లో స్థిరపడ్డారు ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలకు ఆదరణ తగ్గుతున్న క్రమంలో ఈ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న



విజయ కుమారి కార్య దక్షత అంకిత భావం విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా సిబ్బంది సహకారంతో చూపిన చొరవ ఫలితంగా నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆదర్శంగా నిలవడం విశేషం .2025 సంవత్సరం ఇంటర్ ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ క్రమంలో 2025 ఇంటర్ ప్రథమ సంవత్సరంలో శుక్రవారం వరకు 123 మంది అడ్మిషన్స్ పొందారు.కాలేజీ ఫలితాలను చూసిన క్రమంలో కూసుమంచి రఘునాథపాలెం ఖమ్మం రూరల్ కామేపల్లి టేకులపల్లి ప్రాంతాల నుండి ఈ కాలేజీలో విద్యార్థులు అడ్మిషన్ పొందుతున్నారు దీనికి ప్రధానంగా అధ్యాపక సిబ్బంది ప్రిన్సిపాల్ శ్రమకు ఫలితం గానే చెప్పవచ్చు . మండలంలో ఈ సంవత్సరం పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులను ప్రిన్సిపల్ సిబ్బంది కలిసి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్లో ప్రవేశం పొందాలని అవగాహన కల్పిస్తూ వేసవి సెలవల్లో నిర్విరామంగా ప్రచారం నిర్వహించారు. వారి కృషి ఫలితమే నేడు ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకుజిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. కార్పొరేట్ స్థాయి బోధనకు దీటుగా కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ క్రమశిక్షణతో బోధించిన ఫలితంగానే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుంది . కళాశాలలో భవనాల మరమ్మత్తుల కోసం జిల్లా అధికారుల దృష్టికి ప్రిన్సిపల్ తీసుకెళ్లిన క్రమంలో ఇటీవలే 30 లక్షల రూపాయల నిధులతో మరమ్మత్తు పనులు చేపట్టారు. అయితే ప్రధానంగా ప్రభుత్వం కూడా విద్యార్థులకు మరిన్ని మౌలిక వసతులు అందించే క్రమంలో నిధులు మంజూరు చేస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.. కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి దానికి అనుగుణంగా శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లకు కొత్త ఫోన్ నెంబర్లు కేటాయింపు

*కామేపల్లి, జూన్ 13 ప్రభాత వార్త:*

కామేపల్లి మండల పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ లకు ప్రభుత్వం కొత్త ఫోన్ నెంబర్లను కేటాయించినట్లు కొత్త లింగాల ఏఈ ఎన్. శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.కొత్తలింగాల 87124 83571కామేపల్లి 87124 83574ముచ్చర్ల 87124 83579పొన్నెకల్87124 83580 ఫోన్ నెంబర్లను కేటాయిం చినట్లు తెలిపారు.అదే విధంగా సిబ్బంది నెంబర్లు కూడా కొత్తవి కేటాయించినట్లు తెలిపారు.సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కొత్తలింగాల87124 83578,లైన్ ఇన్స్పెక్టర్ /కొత్తలింగాల 87124 83575,లైన్ ఇన్స్పెక్టర్ /ముచ్చెర్ల 87124 83577,లైన్ ఇన్స్పెక్టర్ /కామేపల్లి87124 83572 లైన్ మెన్ / కామేపల్లి87124 83573, లైన్ మెన్/ ముచ్చెర్ల87124 83576,ఏఈ కొత్తలింగాల 87124 83581,ఏడిఈ కొత్తలింగాల 87124 83585 కేటాయించ డం జరిగిందన్నారు.కామేపల్లి మండల విద్యుత్ వినియోగదా రులు పైన తెలిపిన కొత్త నెంబర్లకు ఫిర్యాదులు, సమస్యలు తెలియజేయాలని ఆయన కోరారు.

## పత్తి కొనుగోలు కు పీడీపీ ఎస్ విధానం అమలు చర్యలు విరమించుకోవాలి

వైరా: రాష్ట్రంలో పత్తిని మద్దతు ధర కు కొనుగోలు చేస్తున్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ని ఆ బాధ్యతల నుంచి తప్పించే ప్రయత్నానికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా మద్దతు ధర కు పత్తి కొనుగోలు చేయకుండా ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం ( పీడీపీఎస్) ను రాష్ట్రం లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది అని తెలంగాణ రాష్ట్రం లో అత్యధికంగా పత్తి పండించే ఆదిలాబాద్ జిల్లాలో ఈ వ్యవసాయ సీజన్ లో అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది అని పత్తి రైతులకు తీవ్రంగా నష్టం వాటిలే అవకాశం ఉందని రాంబాబు అన్నారు.ఎంఎస్ పి విధానం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి పంటలు కొనుగోలు చేస్తుంది,పీడీపీఎస్ విధానం వల్ల రైతు తన పత్తి పంటను బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత మార్కెట్ ధర కన్నా ఎం.ఎస్.పి ఎంత తక్కువ ఉంటే ఆ మొత్తాన్ని నేరుగా డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) పద్ధతుల్లో రైతు ఖాతాల్లో జమ చేస్తారు అంటే ప్రభుత్వం రైతు దగ్గర పంటను కొనదు కానీ మార్కెట్లో రైతు నష్టపోయిన మొత్తాన్ని సర్దుబాటు చేస్తుందని నూతన పథకాన్ని ప్రవేశపెట్టారు గత వానాకాలం సీజన్లో 44 లక్షల ఎకరాల్లో 20 లక్షల మంది పైగా రైతులు పత్తి పంట సాగు చశారు ఇంత మంది రైతులకు బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత వ్యత్యాసం ధర నగదు బదిలీ చేయడం సాధ్యం కాదు, మధ్యప్రదేశ్ లో 201617 లోనే 8 ప్రధాన పంటలకు పీడీపీ ఎస్ విధానాన్ని అమలు చేసి రైతులకు వ్యత్యాసాలు నిర్ధారించడంలో లోపాలు వ్యత్యాసపు ధర చెల్లింపులు ఆలస్యం మార్కెట్ ధరలు తేడాలు నిజమైన రైతులకు కాకుండా దళారులకు చెల్లింపులు వంటివి చోటు చేసుకోవటం తో మరుసటి సంవత్సరమై ఆ పథకాన్ని నిలిపివేశారని ఇప్పుడు తెలంగాణలో పీడీపీఎస్ ప్రయోగించడం పత్తి రైతులను నాశనం చేస్తుందని వెంటనే ఈ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే చొరవతో బోరు ఏర్పాటు

*కారేపల్లి జూన్ 13 ప్రభాతవార్త:*

రూప్లా తండా (భజ్జ తండా) గ్రామంలో ఇటీవల గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లి, పోతురాజు విగ్రహాలను ఘనంగా ప్రతిష్టించారు. అయితే దేవాలయం వద్ద చేతిపంపు (బోర్) లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడతారని గ్రామస్తులు ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే అధికారులకు ఫోన్ ద్వారా అక్కడ బోర్ వేయించాలని ఆదేశించారు. కాగా అదే గ్రామానికి చెందిన భూక్యా రాందాస్ అనే రైతు వారి తండ్రి భూక్యా చంద్యా జ్ఞాపకార్థం బోరు నిర్మాణంలో కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. శుక్రవారం బోరును ఏర్పాటు చేశారు. బోరు నిర్మాణంలో సహకరించిన భూక్యా రాందాస్ కు, బోరు నిర్మాణానికి కారణమైన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## మోకాళ్ళ రామయ్య గుంపు గ్రామంలో బడిబాట

*కారేపల్లి జూన్ 13ప్రభాతవార్త*

సింగరేణి మండలం మోకాళ్ళ రామయ్య గుంపు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట ర్యాలీ



నిర్వహించార. ప్రవేటు పాఠశాలలకు వెళుతున్న రెండు మూడు నాలుగు తరగతుల చెందిన ఐదుగురు బాలికలకు పాఠశాలలో అడ్మిషన్ కల్పించారు..ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటలో భాగంగా ర్యాలీతో బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలో వీధి వీధి తిరుగుతూ, పిల్లల తల్లిదండ్రులను కోరుతూ బడిబాట ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా హెచ్ఎం వీరు నాయక్ మాట్లాడుతూ. విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష ్యం గా బడిబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారుప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాల ఉండే విధంగా చర్యలు తీసుకొని పేద, మధ్య తరగతి తల్లిదండ్రులపై ఆర్థికభారం పడకుండా చూసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు దీంతో పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు 'బడిబాటఖి పట్టారు.ప్రైవేట్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు ప్రభుత్వం పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు బానోత్ మంగీలాల్. తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం 415 దరఖాస్తుల స్వీకరణ

*కామేపల్లి,జూన్ 13 ప్రభాత వార్త :*

ప్రభుత్వం రూపొందించి న నూతన భూ భారతి చట్టం ద్వారా రైతులు, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్ల, నెమలిపురి గ్రామాల్లో శుక్రవా రం నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో 415 మంది నుండి దరఖాస్తులను స్వీక రించినట్టు తెలిపారు. ముచ్చర్లలో 270, నెమలిపు రిలో 145 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. బై నామ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సక్రు నాయక్, విజయ, రెవిన్యూ సిబ్బంది, కామేపల్లి సొసైటీ సీఈవో గాదె నాగయ్య, రైతులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, వరికొల్లు వెంకటేశ్వర్లు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కారేపల్లి : జూన్ 13 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో శనివారం కారేపల్లి టౌను, రామలింగాపురం ఏరియాలో ఉదయం 9: 30 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ట్రాన్స్కో ఏఈ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కారేపల్లి క్రాస్ రోడ్ లోని విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడుతూ కారేపల్లి 33/11 కేవీ సబ్స్టేషన్ నందు 11 కెవి కారేపల్లి టౌన్ ఫీడర్ లో లైన్ మరమ్మతులు , చెట్టు కొమ్మలు కొట్టడం కార్యక్రమం వలన కారేపల్లి టౌను , రామలింగాపురం ఏరియాలో విద్యుత్కు అంతరాయం కలుగుతుందని తెలిపారు .కావునా ఆ రెండు ప్రాంతాల్లో ఉండే విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ అధికారులకు సహకరించాలని ఏఈ కోరారు.

# ప్రభుత్వ ఏరియా హాస్పిటల కార్మికులకు వేతనాలు చెల్లించండి..

**- వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు యోబు**



__సత్తుపల్లి జూన్ 13 ప్రభాతవార్త :__

సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల నెలల తరబడి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆస్పటల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు తడికిమల్ల యోబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అసలే సాలి చాలని వేతనంతో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నెల నెల ఇవ్వాల్సిన వేతనాన్ని ఇవ్వకుండా దాదాపు 5 నెలల నుంచి పెండింగ్ వేతనం రాకపోయేటప్పుడికి పారిశుధ్య కార్మికుల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు గురై నాన అవస్థలు గురవుతున్నారని యోబు అన్నారు. కార్మికులతో వెట్టి చాకిరి చేపించుకుంటూ, శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రావలసిన ఐదు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ వెంకటేశ్వర్లకు పారిశుధ్య కార్మికుల తరఫున శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది శ్రీనివాసరావు . యశోద. రమణ. లక్ష్మి. రమ్య. రవి తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి కళాశాలలో రక్తదాన శిబిరం...

**- రక్తదానం చేసిన విద్యార్థిని విద్యార్థులు...**




__సత్తుపల్లి జూన్ 13 ప్రభాతవార్త:__

సత్తుపల్లి మండలం బి గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో యన్ఎస్ఎస్ విభాగం, సాయిస్ఫూర్తి సేవా సమితి వారి సంయుక్తాధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 85మంది విద్యార్థినీ,విద్యార్థుల రక్త పరీక్షలు నిర్వహించి వారి యొక్క రక్తం సేకరించి భద్రపరచడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు అవసరమైన అన్ని గ్రూపుల నమూనా రక్తం అందుబాటులో ఉండే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ వి చంద్రమోహన్ లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి అధ్యక్షులు పెనుగొండ.రమేష్ , లైన్స్ క్లబ్ కార్యదర్శి దాసరి.ఉమా మహేశ్వర బాబు లైన్స్ క్లబ్ కోశాధికారి గోగడ.రమేష్, దారా నరసింహారావు,లు బ్లడ్ బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్.యాకూబ్ మాట్లాడుతూ తమ కళాశాల యన్ఎస్ఎస్ విభాగం సాయిస్ఫూర్తి సేవా సమితి వారు గత 15సంవత్సరాల నుండి 2009 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలల్లో ముందుంటుందని ఆపదలో ఉన్నవారికి అన్ని గ్రూప్ లకు చెందిన రక్తం అందుబాటులో ఉండే విధంగా భద్రపరచటంతో పాటు రక్తం బాధితులకు అందేవిధంగా చూస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం వారు, లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ప్రతినిధులు రక్తదానం చేసిన విద్యార్థినీ,విద్యార్థులకు పండ్లు, జ్యూస్ మొదలగు వాటిని పంపిణీ చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమం ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పటల్ డాక్టర్లు టెక్నీషియన్ల పరిరక్షణలో క్యాంపు నిర్వహించడం జరిగింది. కళాశాలఎన్ఎస్ఎస్ విభాగం ఆఫీసర్ బలుసుపాటి. సీతారాములు అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు విద్యార్థినీ, విద్యార్థులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

# ప్రాణాయామం చేయండి... మెదడుకు ఆయుష్షుని పెంచండి...



__పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 13:__

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా 16వ రోజు పెనుబల్లి ఆయుష్ విభాగానికి చెందినటువంటి యోగ ఇన్స్ట్రక్టర్లు రామకృష్ణ,శిరీష లంకా సాగర్ లో పి హెచ్ సి సిబ్బందికి,అక్కడికి వచ్చిన పేషెంట్లకు, ప్రాణాయామము మరియు యోగ నిద్ర టెక్నిక్స్ గురించి వివరించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో భాగంగా యోగ మాస్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు పది నిమిషాలు ఎవరైతే ప్రాణాయమం సాధన చేస్తారో వారి మెదడుకు ఆయుష్షు పెంచుకోవచ్చు అని, వారిలో ఉన్న వత్తిడిని జయించవచ్చునని, యోగాసనాల కంటే ప్రాణాయామం ద్వారానే అధిక ఫలితాలు పొందవచ్చునని ప్రాణాయామ విశిష్టత గురించి, దాని ప్రాధాన్యత గురించి తెలిపారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి లంక సాగర్ మెడికల్ ఆఫీసర్ గారిని హాస్పిటల్ సిబ్బంది ని ఈనెల జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగినది... ఈ కార్యక్రమానికి లంకా సాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.కిరణ్ గారు, హాస్పిటల్ సిబ్బంది, ఆయుష్ విభాగానికి చెందినటువంటి ఫార్మసిస్ట్ అఖిల గారు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## మీసేవ నిర్వాహకులతో తహసీల్దార్ సమావేశం

__పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 13:__

ఇటీవల బదిలీపై తహసీల్దార్ గా వచ్చిన సూర్యనారాయణ మూర్తి గురువారం మండల పరిధిలోని మీసేవ కేంద్రాల నిర్వహకులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా తహసిల్దార్ నారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులో వచ్చిన భూభారతి దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరిచేందుకు సహకరించాలని వారిని కోరారు. దీనికిగాను మీ సేవ కేంద్రాల నిర్వహకులు అంగీకరించి దరఖాస్తులు ఆన్లైన్ చేసే ప్రక్రియ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రాల నిర్వహకులు రంజాన్, పగిడిమల్లి నాగ శివ తదితరులు ఉన్నారు.



## మల్లూరు సతీమణిను పరామర్శించిన సీపీఐ నేతలు

__వేంసూర్, జూన్13, ప్రభాతవార్త:__



సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి గత నెల 11 న ప్రమాదవశాత్తూ కిందపడగా ఆమె ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అయిన విషయం పాఠకులకు విదితమే వేంకటేశ్వరీ కు గత నెల 19 న ఖమ్మం నగరంలో శివ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో సర్జరీ చేసి ప్లేట్స్ స్ప్రింగ్స్ రాడ్స్ అమర్చిన విషయమే విదితమే.అట్టి విషయాన్ని తెలుసుకున్న సీపీఐ అనుబంధ ఏ.ఐ.టి.యు.సి రాష్ట్ర కమిటి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ సత్తుపల్లి నియోజకవర్గ సమితి నేత తడికమళ్ళ యోబు,శుక్రవారం రాత్రి పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు.వామపక్షాల ఐక్యతలో భాగంగా సిపిఐ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.




# అంగన్వాడి కేంద్రలను తనిఖీ చేసిన ఎంపీడీవో అన్నపూర్ణ



__పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 13:__

పెనుబల్లి మండలం వి యం బంజర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో అన్నపూర్ణ శుక్రవారం పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేపట్టడం జరిగింది.అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టర్లను పరిశీలించి వివరాలను తెలుసుకోవడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల్లో చిన్న పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అలాగే వారికి అందించే పౌష్టికాహారం గురించి వారికి తెలియజేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు సమయపాలన పాటించి ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో అన్నపూర్ణ అంగన్వాడి టీచర్ లకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష అంగన్వాడీ టీచర్లు పాల్గొనటం జరిగింది.

# పోడు భూమి పట్టాధారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజెయ్యాలి



__పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 13 :__

పోడు భూముల హక్కు పత్రం పొందిన భూమిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు వర్తింపజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెనుబల్లి మండలం బ్రహ్మలకుంట గ్రామంలో పోడు సాగుదారుల రైతుల సమావేశం రాజినేని మంగమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగులో ఉన్న పోడు భూముల రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు, పోడు రైతుల మీద, ఉద్యమకారుల మీద ఉన్న కేసులను వెంటనే రద్దు చేయాలన్నారు, గిరిజనులు, ఇతర పేదలు భూమిపై పొజిషన్లో ఉన్న రైతుల జోలికి పోవడానికి వీలులేదని ప్రభుత్వం అటవీ శాఖకు ఆదేశాలు జారీ చేయాలన్నారు, భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ ప్రభుత్వ భూములు పంచాలన్నారు, కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనాలను పెంచాలని, గ్రామీణ ఉపాధి హామీ పనికి నిధులు పెంచాలని, ఆహార భద్రత చట్టం అమలు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు స్వతంత్ర సెక్టోరల్ ఫెడరేషన్ల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో 2025 జులై 9న జరిగే గ్రామీణ హర్తాల్లో పాల్గొని, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు తమ గొంతు వినిపించాలని వ్యవసాయ కార్మికులను కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాజునేని మంగమ్మ, బేతి రామకృష్ణ, బోడ రామ్మీ, నల్ల బోతుల కృష్ణ, కోట సీత, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# శాపంగా మారిన ఇందిరమ్మ ఇంటి నిబంధనలు

**- బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి**

కూసుమంచి, జూన్ 13 (ప్రభాతవార్త) :



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిబంధనలు దారుణంగా ఉన్నాయని బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూసుమంచిలో ఆయన మాట్లాడుతూ అత్యంత పేదలకు ఇళ్ళు మంజూరు అని చెప్పిన ప్రభుత్వం నిబంధనలు లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందిగా మారాయన్నారు. బేస్ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత డబ్బులు చెల్లింపు, అదేవిధంగా గోడల నిర్మాణం తరువాత డబ్బులు చెల్లింపు అదేవిధంగా స్లాబ్ పూర్తి ఐన తర్వాత డబ్బులు చెల్లింపు అనే నిబంధనలు లబ్ధిదారుల పాలిట శాపంగా మారాయన్నారు. కొంత నిర్మాణం పూర్తి చేసిన తర్వాత డబ్బులు చెల్లింపు నిబంధన లబ్ధిదారులను అవమాన పరచటమే అవుతుందని ఎద్దేవా చేశారు. అత్యంత పేదలకు మొదట బేస్మెంట్ నిర్మాణం చేపట్టడం తలకు మించిన భారం అవుతుంది. కావున ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలు మార్పు చేసి, లబ్ధిదారులు మొదట ఇళ్ల నిర్మాణాలుకు ముగ్గు పోసిన వెంటనే మొదట విడత డబ్బులు జమ చేయాలని కోరారు. దీనివలన పేదలకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని కోరారు. స్థానిక నాయకుల ప్రమేయం, రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హితవుపలికారు. లేని ఎడల లబ్ధిదారుల తరపున భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# విద్యార్థుల నమోదును పెంచాలి..

**- కూసుమంచి ఎంఈవో రాయల వీరస్వామి**

కూసుమంచి, జూన్ 13 (ప్రభాతవార్త) :



విద్యార్థుల నమోదును పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో రాయల వీరస్వామి అన్నారు. శుక్రవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మండలంలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారన్నారు. అదే స్ఫూర్తితో ఈ నెల 19 వరకు బడిబాట నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించాలన్నారు. గత ఏడాదికంటే అధికంగా పాఠశాలలో నమోదు పెంచిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు ఇచ్చి సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. మండలాన్ని ప్రథమస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. సమయపాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీళ్లచెర్వు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# రైతు భరోసా కోసం దరఖాస్తులు సమర్పించాలి

**- మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి**

కూసుమంచి, జూన్ 13 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలో కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. వానాకాలం 2025-26 సంవత్సరానికి సంబంధించి 05.06.2025 నాటికి భూభారతిలో (ధరణి) పాస్ బుక్ పొందిన లేదా డిజిటల్ సంతకం అయిన రైతులు ఈ పథకానికి అర్హులనీ, అట్టి రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిణి సంప్రదించి భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్, అప్లికేషన్ ఫామ్ సమర్పించాలని కోరారు.

# సేంద్రియ పద్ధతులు పాటించి అధిక లాభాలు పొందండి

**- ఏడిఏ సరిత వెల్లడి**

నేలకొండపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:



సేంద్రీయ పద్ధతులలో రైతులు వ్యవసాయం సాగు చేస్తూ అధిక లాభాలు పొందాలని ఏడిఏ సరిత వెల్లడించారు. శుక్రవారం మండ్రాజుపల్లి గ్రామంలోని రైతువేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు అధిక దిగుబడి కోసం తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, కెవికె వైరా శాస్త్రవేత్తలు ఫణిశ్రీ, చైతన్య, రాధ, ఏఈఓ అవినాష్, సొసైటీ చైర్మన్ నర్రా పూర్ణచంద్రరావు, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, రైతులు నెల్లూరి అప్పారావు, తాటికొండ కన్నయ్య, దండా రాధాకృష్ణ, నెల్లూరి లక్ష్మయ్య, బొర్రా కృష్ణా రావు, నెల్లూరి వెంకటయ్య, యర్రపు బాబు, గుంజులూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ ఆధారంగానే పరికరాలు ఇవ్వాలి

**- టీడీ జేఏసీ చైర్మన్ పివి చలమయ్య డిమాండ్**

నేలకొండపల్లి జూన్ 13 ప్రభాతవార్త:



దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ ఆధారంగానే ప్రభుత్వం పరికరాలను అందజేయాలని టిడిపి జేఏసీ చైర్మన్ పివి చలమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నెలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో పివి చలమయ్య మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ఇచ్చే ఉపకరణాల విషయమై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 89 లో దివ్యాంగులకు ఇబ్బందికరమైన నిబంధనలు ఉన్నాయని, వెంటనే ఆ జీవోను ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని అని చెప్పారు చదువుకున్న దివ్యాంగులను సర్టిఫికెట్లు అడగటం లో తప్పులేదు కానీ ఎటువంటి చదువురాని ఖాళీగా ఉన్న దివ్యంగులను 100 రూపాయల బాండ్ పేపర్ నోటరీ అఫిడివేట్ డిక్లరేషన్ ఇవ్వాలని కోరటం అన్యాయమని ఆయన అన్నారు. దివ్యాంగులకు ఇబ్బందికరమైన జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు.

# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి

**- సీఎంవో రాజశేఖర్ వెల్లడి**



నేలకొండపల్లి జూన్ 13 ప్రభాతవార్త :

బడి ఈడు పిల్లలను అందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సీఎంఓ రాజశేఖర్ వెల్లడించారు. వెల్లడించారు. శుక్రవారం మండ్రాజుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. బడిబాట నిర్వహణలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు డ్వాక్రా మహిళలు అంగన్ వాడి కార్యకర్తలతో సీఎంఓ రాజశేఖర్ మాట్లాడుతూ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు బోధిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండ్రాజుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.గురవయ్య, ఉపాధ్యాయులు నాగుల మీర, ఏఏపిసి చైర్మన్ స్వరూప రాణి, అంగన్వాడీ టీచర్ సుజాత, నవ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.




# క్యూబా సహాయార్థం విరాళాలు సేకరణ

నేలకొండపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:



క్యూబా సహాయార్థం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం ముతాపురం గ్రామం నందు విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ వారు విరాళాలు విరాళాలు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ బాధ్యులు పగిడి కత్తుల నాగేశ్వరరావు, మండల, గ్రామ సిపియం నాయకులు ఇంటూరి అశోక్, ఏలూరు రామారావు, కోదండ రామారావు, మందుల లక్ష్మయ్య,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాను అంతం చేయడం ఎవరి తరం కాదు

**- సీపీఐ కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు**

నేలకొండపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:



అమరవీరులు చిందించిన రక్తం నుండి పుట్టిన ఎర్రజెండాను అంతం చేయడం ఎవరి తరం కాదని సిపిఐ కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం భైరవునిపల్లి గ్రామంలో సీపీఐ నాయకుడు పొలంపల్లి నారాయణ అధ్యక్షతన సిపిఐ గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎర్ర జెండా ను అంతం చేస్తామని ఇతర పార్టీల నాయకులు చెప్పడం అవివేకానికి నిదర్శనమని చెప్పారు. ప్రస్తుత కాలంలో ఆయా పార్టీల స్థితి గతులు ఏమయ్యాయో ఆలోచించుకోవాలని వారు చెప్పారు. ఎప్పుడైనా వాపును చూసి బలుపు అనుకోవద్దని, రాజకీయాలలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వాళ్లు ఎప్పుడు ప్రజల్లోనే ఉంటారని చెప్పారు. రాబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో సీపీఐ పార్టీ పోటీలో ఉంటుందని మరల సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకునేది మనమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సీపీఐ పార్టీ ప్రజా సంఘాలను కూడా నిర్మాణం చేసుకొని ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలని వారు కోరారు. అనంతరం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, సహాయ కార్యదర్శి లాగా భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వేంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారి తో పాటు 15మందితో కూడిన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ గ్రామ శాఖ సభ్యులు కనకబండి రామయ్య, మరికంటి రాములు, ఆలేటి మహేష్, కుంచం భిక్షం, చుట్టూ వెంకన్న, ముత్యాల వేంకటేశ్వర్లు, చిలివేరు రేణుబాబు, బొమ్మ అంతయ్య, పెద్దపాక నాగరాజు, మాతంగి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా


**గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు**

**కోయచలక, రేగుల చలక గ్రామాల్లో బీటి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి తుమ్మల**



**రఘునాథపాలెం జూన్ 13 ప్రభాత వార్త**

అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని వరి నాట్ల కంటే ముందు రైతు భరోసా రైతుల ఖాతాలో వేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్స వాలు చేశారు. రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్స వం చేసారు. కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్స వం చేసారు. కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా!!ల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్ల నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం మార్కెట్ చైర్మన్ హనుమంతరావు కాంగ్రెస్ నాయకులు ఎడ్లపల్లి సత్యం మాదంశెట్టి పూర్ణ మాధవ శెట్టి హనుమంతరావు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు



# ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, జూన్ 13, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి ని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# ఆపరేషన్ కగార్‌ను ఖండిస్తున్నాం

**-మావోయిస్టు నేత మోహన్**

**చర్ల, ప్రభాతవార్త :**

జూన్ 03,2025న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో విష్ణుదేవ్ ప్రభుత్వం మూడు జిల్లాల నుంచి ఇతర దళాలను మొహరించి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించిందని, ఈ ఆపరేషన్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(మావోయిస్టు) పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ శుక్రవారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 3 నుండి జూన్ 9 వరకు జరిగిన ఈ ప్రచారంలో బీజాపూర్, దంతెవాడ, నారాయణపూర్ జిల్లాల నుండి వేలాది మంది డీఆర్జీ, కోబ్రా, సీఆర్‌పీఎఫ్ మరియు ఇతర పోలీసు దళాలు పాల్గొని ఇర్పగుట్ట గ్రామంలో నివసిస్తున్న కుడియం మహేష్‌ను చేతుల్లో పట్టుకుని నుదుటిపై రాళ్లతో కొట్టి చంపారని, జూన్ 3 నుండి జూన్ 9 వరకు జరిగిన మారణహోమంలో కామ్రేడ్ గౌతమ్ దాదా (సీసీఎం, యునైటెడ్ ఆంధ్ర ప్రదేశ్), కామ్రేడ్ భాస్కర్ (తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, కొమరం భీమ్ మంచిర్యాల డివిజన్ కమిటీ కార్యదర్శి), కామ్రేడ్ లాల్సు, కామ్రేడ్ రజని, కామ్రేడ్ రైని, కామ్రేడ్ సంతోష్ లతో పాటు, నగ్నంగా చేసి దారుణంగా హింసించబడ్డారని ఆరోపించారు. మా వెస్ట్ బస్తర్ డివిజనల్ కమిటీ ఈ మారణహోమాన్ని తీవ్రంగా ఖండిస్తోందని, మరియు అన్ని వర్గాల దోపిడీకి గురైన మరియు అణచివేతకు గురైన ప్రజలు ఈ మారణహోమానికి వ్యతిరేకంగా తమ గొంతును పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ విప్లవాత్మక ఉద్యమాన్ని అంతం చేయడానికి, గిరిజనులను నీరు, అడవి మరియు భూమి నుండి తరిమికొట్టడానికి, సహజ ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి, ఆపరేషన్ కాగర్ పేరుతో ఈ మారణహోమం జరుగుతోందని, ఈ ఆపరేషన్ సమయంలో, అరపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు గ్రామస్తులు, అన్నపూర్ గ్రామస్తులు సమీపంలోని నదిలో చేపలు పట్టే 25 మందిని పోలీసులు అరెస్టు చేశారు కానీ వారిని మీడియా ముందు హాజరుపరచలేదని, వారిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు. ఎడప్పల్లి, ఇర్పగుట్ట, శిన్నకకలర్, బెడ్డక్కలర్ మరియు అన్నపూర్, టెకమెట్ట బీచ్ అడవులలో, జూన్ 6న మధ్యాహ్నం 12 గంటల నుండి జూన్ 7న ఉదయం 5 గంటల వరకు పోలీసు దళాలు ఆధునిక ఆయుధాలతో అడపాదడపా కాల్పులు జరిపాయని, దీంతో యుద్ధ వాతావరణం నెలకొందని, సమీప గ్రామాల ప్రజలు నిద్రలేమితో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారని పేర్కొన్నారు. కావున మేధావులు, మానవ హక్కుల సంస్థలు, ప్రజానుకూల జర్నలిస్టులు, గిరిజన సంక్షేమ కార్యకర్తలు, విద్యార్థులు మరియు నిరుద్యోగులు రంగంలోకి దిగి నిష్పాక్షిక దర్యాప్తు చేసి ప్రపంచానికి సత్యాన్ని అందించాలని కోరారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్
భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364